# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 31, మే 2024 16 పేజీలు


## గ్రూప్-I ప్రిలిమ్స్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి




పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

కరీంనగర్‌లో 36 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

అభ్యర్థులు 9 గంటల వరకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి

గ్రూప్-I ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష

కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, ప్రభాతవార్త: టీజీపీఎస్సి ఆధ్వర్యంలో జూన్ 9న జరగనున్న గ్రూప్-I ప్రిలిమినరీ పరీక్షకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.

2లో...



## వైభవంగా మొదలైన పెద్ద హనుమాన్
# జయంతి ఉత్సవాలు



భద్రాచలం నుండి అంజన్న చెంతకు చేరిన పట్టువస్త్రాలు

2 లో..

యాగశాలకు ఉత్సవమూర్తులు

**మల్యాల, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా బాసిల్లుతున్న కొండగట్టు అంజన్న క్షేత్రంలో గురువారం పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు వైభవంగా మొదలయ్యాయి. ఈ సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం నుండి పట్టువస్త్రాలు కొండగట్టుకు చేరుకోగా కొండగట్టు ఈవో చంద్రశేఖర్ చేరుకోగా కొండగట్టు ఈవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వై జంక్షన్ నుండి 108 దీపాలతో సంస్కృత నృత్య కళాకారుల బృందం ఆధ్వర్యంలో ఊరేగింపుగా ఆలయం వరకు వెళ్ళి పట్టు వస్త్రాలను, అప్పలమాల, వడమాలను ఆలయం వారికి తీసుకెళ్ళి శ్రీ స్వామివారికి సమర్పించారు.



2 లో..

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- ఎరువులు, విత్తనాల కొరత లేదు
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త : జిల్లాలో నకిలీ విత్తనాలు అమ్మినట్లుయితే కఠిన చర్యలు తీసుకోబడుతాయిని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. జిల్లాలో ఎరువులు, విత్తనాల కొరత లేదని తెలిపారు. జిల్లాలో ఖరీప్ సాగు కోసం విత్తనాలు డిలర్లు కృత్తిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోబడుతాయిని హెచ్చరించారు.జిల్లాలో రైతులందరు ఆందోళన గురికాకుండా సహకరించాలని కోరారు.

## సింగరేణి II గనిలో
# ప్రమాదం

2 లో..



- కార్మికుని మృతి
- యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని కార్మిక సంఘాల నిరసన
- మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సిఅండ్ఎండి బలరాం నాయక్
- కుటుంబాన్ని ఓదార్చిన కార్మిక సంఘాల నాయకులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థ ఆర్జీ I డివిజన్‌లోని IIవ గనిలో బుధవారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో ఇజ్జగిరి ప్రతాప్ అనే ఎల్‌హెచ్‌డి కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందాడు.

## త్వరితగతిన పాఠ్యపుస్తకాలను మండల పాయింట్లకు తరలించాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పాఠ్య పుస్తకాలను గోడౌన్ నుంచి త్వరితగతిన మండల పాయింట్లకు తరలించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో ఉన్న జడ్పిహెచ్ఎస్ పాఠ్య పుస్తకాల గోడౌన్‌ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి పరిశీలించారు.

అప్పన్నపేటలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలోని పాఠ్యపుస్తకాల గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్



2 లో..

# వైభవంగా మొదలైన పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు





మొదటి పేజి తరువాయి..

కాగా ఆలయంలో ప్రత్యేకించి ఏర్పాటు చేసిన వేదిక వద్ద శ్రీ స్వామి వారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం అక్కడి నుండి ఊరేగింపుగా యాగశాలకు తరలించి అనంతరం దేవత ఆహ్వానం యాగశాల ప్రవేశం, స్థాపిత దేవతారాధన, అగ్ని ప్రతిష్ట హవనం శ్రీ స్వామివారికి అభిషేకాలు, సహస్ర నామార్చన పారాయణాలు నిర్వహించారు. అంతేకాకుండా సాయంత్రం విష్ణు సహస్ర నామ పారాయణం, స్థాపిత దేవతారాధన హోమం, సుందరకాండ పారాయణం, అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన, బలిహరణం, మహా నివేదన, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు.

**దీక్షలు విరమించిన భక్తులు....** పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా దీక్షలు స్వీకరించిన హనుమాన్ దీక్షవరులు తమ దీక్ష విరమణ కై కొండగట్టు కు చేరుకోని మాల విరమణ చేసుకున్నారు. అనంతరం పుణ్యక్షేత్రంలో స్నానాలు ఆచరించి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. మొదటి రోజు అయిన గురువారం 30,000కు పైగా భక్తులు దర్శించుకున్నట్లు అంచనా.

**జిల్లా అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు....** కాగా పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా ఆధ్వర్యంలో జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య సిబ్బందితో ఎప్పటికప్పుడు పర్యవేక్షించగా డిఆర్డిఓ అధికారి లక్ష్మీనారాయణ లతో పాటు పలువురు అధికారులు కొండగట్టు లోనే ఉండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు లేకుండా ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**కానరాని చలివేంద్రాలు....** మండుతున్న ఎండలు లెక్క చేయకుండా వస్తున్న హనుమాన్ దీక్షపరులకు సాధారణ భక్తులకు చలివేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో భక్తులు ఆగ్రహించారు. అక్కడక్కడ కేంద్రాలను ఏర్పాటు చేసిన అక్కడ ఎటువంటి నీటి డ్రమ్ములను ఏర్పాటు చేయకపోవడం విమర్శలకు తావిచ్చింది.

**నేడు భారీ ఎత్తున తరలి రానున్న భక్తులు....** ఎండలు విపరీతంగా ఉండడంతో దీక్షలు స్వీకరించిన స్వాములు జూన్ 1న పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకోని శుక్రవారం సాయంత్రం వరకే పెద్ద ఎత్తున కొండగట్టు వైపు వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకునే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి.

**పత్తాలేని పోలీసులు....** మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల సందర్భంగా భద్రతాపరంగా ముందు ఏర్పాట్లలో భాగంగా ఉండాల్సిన పోలీసులు జయంతి ఉత్సవాల మొదటి రోజు కంటికి కనపడకపోవడం విశేషం. భక్తులు పెద్ద ఎత్తున ఒక్కసారి తరలివస్తే ఎవరు బాధ్యులని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# త్వరితగతిన పాఠ్యపుస్తకాలను మండల పాయింట్లకు తరలించాలి

మొదటి పేజి తరువాయి..

ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ 2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం జిల్లాకు చేరుకున్న 2లక్షల 40వేలకు పైగా పాఠ్య పుస్తకాలను పరిశీలించారు. పాఠ్య పుస్తకాల గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్, ప్రతి విద్యార్థికి పాఠశాల పున:ప్రారంభించే రోజు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు, పాఠశాల ఏకరూప దుస్తులు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాకు చేరుకున్న 2లక్షల 40వేలకు పైగా పాఠ్యపుస్తకాలను త్వరితగతిన మండల పాయింట్లకు అందజేయాలని మండల పాయింట్ల నుంచి ప్రతి పాఠశాలకు విద్యార్థుల సంఖ్య ప్రకారం అవసరమైన మేర పాఠ్య పుస్తకాలు సకాలంలో అందేలా పక్కా కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హమాలీలతో కలిసి పాఠ్యపుస్తకాలను వాహనంలోకి ఎక్కించి, సజావుగా తరలించాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు 60వేల పాఠశాల ఏకరూప దుస్తులు స్వశక్తి మహిళా సంఘాలచే తయారు చేయించి పంపిణీ చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పిస్తూ అనుభవం నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే మంచి విద్యా బోధన అందజేస్తున్నామని తెలిపారు.



ప్రభుత్వం కల్పించే సదుపాయాలను తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి, సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, డిఆర్డిఓ రవీందర్, జిల్లా పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పిఎం.షేక్, ఎంఈఓ సురేందర్, హెడ్ మాస్టర్ ఎస్.పురుషోత్తం, పాఠశాల ఇన్‌ఛార్జి బి.రామేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## గ్రూప్-I ప్రిలిమ్స్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

మొదటి పేజి తరువాయి..

గురువారం కరీంనగర్ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కరీంనగర్‌లో 36 ప్రైవేట్ విద్యాసంస్థలు, రెండు ప్రభుత్వ విద్యాసంస్థలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో 18,663 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్తు, ఫ్యాన్లు, లైట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గట్టి నిఘా మధ్య పరీక్ష ప్రశాంతంగా పారదర్శకంగా సాగేలా చూడాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పటిష్టమైన పోలీసు బందోబస్తు కల్పించాలని, అభ్యర్థులను తనిఖీ చేసిన తర్వాత పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలని పేర్కొన్నారు. బయోమెట్రిక్ హాజరు విధానం ఉంటుందని, అభ్యర్థులు జూన్ 9న ఉదయం 9 గంటలకు ఆయా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. 10 గంటలకు పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేస్తారని తెలిపారు. ఆ తర్వాత వచ్చే వారిని అనుమతించారని పేర్కొన్నారు. పరీక్ష ఉదయం పదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని తెలిపారు. టీజీపీఎస్సీ రూపొందించిన నిబంధనలను అభ్యర్థులు పాటించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్‌లతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్ష జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలుగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఒక్కో పరీక్ష కేంద్రం వద్ద వైద్య సిబ్బంది మందులతో అందుబాటులో ఉండాలని సూచించారు. ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నపత్రాలను గట్టి భద్రత మధ్య స్ట్రాంగ్ రూముల్లో భద్రపరచాలని పేర్కొన్నారు. పరీక్ష జరిగే రోజున ఉదయమే ఇబ్బందులు లేకుండా పరీక్ష కేంద్రాలకు తగిన పోలీస్ భద్రత మధ్య తీసుకెళ్లాలని తెలిపారు. పరీక్ష ముగిసిన తర్వాత అభ్యర్థులు హాజరు, ఓఎంఆర్ షీట్లు సంఖ్యను సరిగా చూసుకోవాలని సూచించారు. ఏమైనా తేడాలు వస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఆయా కేంద్రాలకు సమయానికి చేరుకునేలా అధికారులు తగిన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అలాగే ఎక్కడ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అభ్యర్థులు వచ్చేటప్పుడు ఏదైనా గుర్తింపు కార్డును తీసుకొని రావాలని తెలిపారు. అలాగే పరీక్ష కేంద్రాల్లో సిబ్బంది కదలికలపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్ష రోజున కేంద్రంలో ఎంతమంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తారో లిస్టు తయారు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఏ చిన్న పొరపాటుకు ఆస్కారం ఇవ్వవద్దని, అధికారులంతా అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులు వచ్చిన తర్వాత బయటకు వెళ్ళరాదని, ఇన్విజిలేటర్లు సైతం సెల్ ఫోన్‌లకు తీసుకు వెళ్ళవద్దని తెలిపారు. టీజీపీఎస్సీ నిబంధనల మేరకు అధికారులు విధులు నిర్వర్తించాలని సూచించారు. పరీక్ష ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా జరిగేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో కే.మహేశ్వర్, అడిషనల్ డీసీపీ జె కుమార్, కొండగట్టు జెఎన్టీయూ కళాశాల ప్రొఫెసర్ బి.సతీష్ కుమార్, కలెక్టరేట్ సూపరిండెంట్ కాళీ చరణ్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.శ్రీలక్ష్మి, మాస్ మీడియా అధికారి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాంబండ వద్ద మాకు ఇచ్చిన భూమి మాకు ఇప్పించండి

పేదలమైన తమకు భూమిని ఇచ్చినట్టే ఇచ్చి లాక్కున్నారు



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి గ్రామ శివారులో గల పాంబండ వద్ద గల 840 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమిలో మాకు 2004 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి హయాంలో పేదలైన మాకు నివాస స్థలాల నిమిత్తం పాంబండ వద్ద గల ప్రభుత్వ భూమిలో ఒక్కొక్కరికి రెండు గుంటల చొప్పున కేటాయించారని గ్రామానికి చెందిన కన్నోజు భాగ్యలక్ష్మి, బందారుపల్లి బాలరాజు, మోర కనుకయ్యలు తహశీల్దార్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. వీరు ప్రభాతవార్తతో మాట్లాడుతూ తమకు రెండు గుంటల చొప్పున భూమిని కేటాయించిన తరువాత అక్కడ నివాస నిర్మాణం ప్రారంభించి దర్వాజలు పెట్టిన తరువాత వాటిని దొంగలు ఎత్తుకుపోవడంతో భయపడి నిర్మాణం కొద్ది రోజుల పాటు ఆపడం జరిగిందన్నారు. నిత్యం ఏదో విధంగా అక్కడ నిర్మాణం చేయనివ్వకుండా కొంత మంది కొన్ని అవాంతరాలు, అడ్డు తగులుతూ వచ్చారు. అనంతరం అట్టి స్థలంలో వెంటనే వేరే నిర్మాణాలు చేపట్టారు. అట్టి నిర్మాణాలతో తమకెలాంటి సంబంధం లేదని, అత్యంతరం కూడా లేదని మాకు కేటాయించిన మా భూమిని మాత్రం మాకు తప్పక ఇప్పించాలని తహశీల్దార్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు వారు తెలిపారు. ఒకవేళ మాకు ఇక్కడ న్యాయం జరగని పక్షంలో కలెక్టర్ గారి దగ్గరికి వెళ్ళటం జరుగుతుందని లేదంటే కోర్టును ఆశ్రయించడం జరుగుతుందని ప్రభాతవార్తతో అంటున్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

- పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటి పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. నగరంలోని ఇందిరా చౌక్ వద్ద సుడా ఛైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్న శ్రీధర్ బాబు ప్రస్తుతం రాష్ట్ర మంత్రిగా వారి పదవికి వన్నె తెచ్చే విధంగా కృషి చేస్తున్నారని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కీర్తి కుమార్, కొట్టె ప్రభాకర్ ఆధ్వర్యంలో ఖార్ఖానా గడ్డ వృద్ధాశ్రమంలో బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. అబ్దుల్ రెహమాన్, లయక్ ఖాద్రీ, మతీన్ ఆధ్వర్యంలో ఖరీముల్లాషా దర్గాలో ఛాదర్, ప్రార్ధనలు జరిపించారు. పోతారపు సురేందర్ ఆధ్వర్యంలో మాతాశిశు ఆసుపత్రిలో అల్పాహారం, టవర్ సర్కిల్ వద్ద సల్ల ప్యాకెట్లు పంపిణీ జరిపారు. మారంపల్లి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ వద్ద కేక్ కట్ చేశారు.

# సింగరేణి 11వ గనిలో ప్రమాదం

మొదటి పేజి తరువాయి..

బుధవారం రాత్రి షిఫ్ట్‌లో విధులకు హాజరైన ప్రతాప్ ఎల్‌హెచ్‌డి ఆపరేటర్‌గా 3వ సీమ్ నుంచి 4వ సీమ్‌కు టన్నల్ పనులు నిర్వహిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఆపరేటర్ కింద పడటంతో ఎల్‌హెచ్‌డి టైర్ తనపై నుంచి పోయింది. దీన్ని గమనించిన కార్మికులు ప్రతాప్‌ను గనిపైకి తీసుకు వచ్చి సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే కార్మికుడు మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. 58 సంవత్సరాల వయస్సున్న ప్రతాప్‌కు భార్య, ఒక కుమారుడు, ముగ్గురు కూతుర్లున్నారు. విషయం తెలియగానే, పన్నూరు గ్రామం నుంచి కుటుంబ సభ్యులు తరలివచ్చి కన్నీరు మున్నీరుగా రోధించారు.

**సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే కార్మికుడు మృతి...** బుధవారం రాత్రి 11వ గనిలో ప్రమాదానికి సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని సింగరేణి కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా కార్మికులకు పని స్థలాల్లో రక్షణ సౌకర్యాలు కల్పించాలని నాయకులు డిమాండ్ చేస్తున్నారు. గురువారం తెల్లవారుజామున సింగరేణి ఆసుపత్రికి ప్రముఖ జాతీయ కార్మిక సంఘాల నాయకులు వచ్చి ప్రతాప్ మృతదేహాన్ని పరిశీలించి, నివాళి అర్పించారు. ఈ సందర్భంగా భార్య, పిల్లలకు అన్ని విధాలుగా కార్మిక నాయకులుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఇందులో ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి జనక్ ప్రసాద్, సింగరేణి ఆర్జీ 1 ఉపాధ్యక్షులు కె.సదానందం, ఏఐటియుసి ఉపాధ్యక్షులు ఆరెల్లి పోశం, కేంద్ర కమిటీ కార్యదర్శి శ్రీనివాస్, హెచ్ఎంఎస్ కార్యదర్శి రియాజ్ అహ్మద్, సిఐటియు కార్యదర్శి మెండే శ్రీనివాస్, టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ఐఎఫ్‌టియు కార్యదర్శి ఇ.నరేష్, సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకుడు మిట్టపల్లి కుమారస్వామి తదితరులున్నారు.

**మృతుని కుటుంబాన్ని ఓదార్చిన సిఅండ్ఎండి బలరాం నాయక్...** గని ప్రమాదంలో మరణించిన ఇజ్జగిరి ప్రతాప్ పార్థివ దేహాన్ని సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్ స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రి వద్ద సందర్శించి నివాళి అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి, సంస్థా పరంగా రావాల్సిన నష్టపరిహారం వెంటనే ఏర్పాటు చేయిస్తామని అన్నారు. ఆయన వెంట సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్, సింగరేణి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ రాజ్‌తోపాటు అధికారులున్నారు.

## పోగొట్టుకున్న ఫోన్‌ని బాధితునికి అప్పగించిన జూలపల్లి పోలీస్‌లు

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం పెద్దపూర్ గ్రామానికి చెందిన పులిపాక లక్ష్మణ్ తండ్రి నర్సయ్య అనే వ్యక్తి యొక్క ఫోన్ చొప్పదండి నుండి పెద్దపూర్ వెళ్ళే దారిలో పడిపోవడంలో జూలపల్లి పోలీసు వారికి ఫిర్యాదు చేయగా పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోన్‌ని గుర్తించి గురువారం రోజున జూలపల్లి పోలీసు వారు బాధితునికి ఫోన్‌ని అందజేయనైనది. ఈ సందర్భంగా జూలపల్లి పోలీసు వారు మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్‌ను పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫక్షన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోగలరని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఈ అవకాశం ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవగలరని సూచించనైనది. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్, అనుమానిత వస్తువులు,లేదా ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలి. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రవణ్ కుమార్, కానిస్టేబుల్ శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

## హుజురాబాద్ డివిజన్ లో ఘనంగా ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

జమ్మికుంట(హుజురాబాద్ ఆర్సి), ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను గురువారం శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ సంధానకర్త దొంత రమేష్ కుటుంబ సమేతంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించారు. ఇదిలా ఉండగా జమ్మికుంట అనాధాశ్రమంలో మున్సిపల్ చైర్మన్ దేశిని స్వప్న, విశ్వేశ్వర శివాలయంలో ప్రముఖ న్యాయవాది, సీనియర్ కాంగ్రెస్ నేత మొలుగూరి సదయ్య, ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ప్రత్యేక పూజలు చేయించి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దొంత రమేష్ మాట్లాడుతూ... శ్రీధర్ బాబు సేవలు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అవసరమని, రాబోయే 5 సంవత్సరాల కాలంలో నిరుద్యోగ యువతకు నూతన పరిశ్రమలను నెలకొల్పి ఉపాధి కల్పించే శక్తి, సామర్థ్యాలను ఆ భగవంతుడు ఆయనకు కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీధర్ బాబు కుటుంబానికి ఆ పరమేశ్వరుని ఆశీస్సులు, తీర్థప్రసాదాలను దేవస్థానం తరపున వారి ఇంటికి అందజేశారు.

## నిరంతర విద్యుత్ సరఫరా చేస్తాం

-- ఎస్ఈ గంగాధర్....

జమ్మికుంట(హుజురాబాద్ ఆర్సి), ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో ప్రతినిత్యం నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని కరీంనగర్ సూపరిండెంట్ ఇంజనీర్ వడ్లకొండ గంగాధర్ విలేకరులకు తెలిపారు. గురువారం హుజురాబాద్ డివిజన్ పరిధిలో గల వెంకట్రావుపల్లి సబ్ స్టేషన్ కు ఆదనంగా మరో 33/11 కెవి బేతిగల్ సబ్ స్టేషన్ నుండి 67 లక్షల వ్యయంతో నూతన లైన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఇది పూర్తి అయిన వెంటనే డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయంగా ఈ నూతన లైన్ ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్ఈ గంగాధర్ తెలిపారు. వర్షాకాలం మొదలవుతున్న ఈ సమయంలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులు ఉన్న సమయంలో ముందస్తుగా ఎలాంటి నష్టం ట్రాన్స్ కో కు జరగకుండా 15 నిమిషాలు నుండి 30 నిమిషాల లోపు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, లేని పక్షంలో పిడుగులు పడినప్పుడు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయే ప్రమాదం పొంచిఉందని గంగాధర్ తెలిపారు. ఈ కొత్త లైన్ పర్యవేక్షణ పనులను హుజురాబాద్ డివిజనల్ ఇంజనీర్ ఎస్. లక్ష్మారెడ్డి, ఏడిఈ శ్రీనివాస్, హుజురాబాద్ రూరల్ ఏఈ రవీందర్ తో పాటు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరగా పూర్తి చేయాలి

పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

అధికారులు ప్రతిరోజు పనులను పరిశీలించాలి

అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద చేపడుతున్న పనులను నాణ్యతతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. గురువారం సాయంత్రం జగిత్యాల పట్టణంలోని విద్యానగర్, వీక్లీ బజార్, చిలుకవాడలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చేపడుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పనులను నాణ్యతతో, వేగవంతంగా నిర్వహించాలని అన్నారు. పాఠశాలల్లో చేపడుతున్న అన్ని పనులను ఒకేసారి చేపట్టి సకాలంలో పనులు పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఈఈ రహమాన్ హౌసింగ్ డిప్యూటీ ఈఈ రాజేశ్వర్, జిల్లా విద్యా శాఖాధికారి జగన్ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## విధి నిర్వహణ నిర్వహిస్తూ గుండె పోటుతో బస్ కండక్టర్ మృతి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో గుండెపోటుతో బస్ కండక్టర్ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కన్నాపురం గ్రామానికి చెందిన కారంపూడి శంకర్(57) కరీంనగర్ రెండవ బస్సు డీపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో కరీంనగర్ నుండి కాల్వశ్రీరాంపూర్‌కు గురువారం రాత్రి వచ్చిన నైట్ హాల్ట్ బస్సులో విధులు నిర్వహించి మండల కేంద్రంలో రాత్రి నిద్రిస్తున్న క్రమంలో శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉందని డ్రైవర్‌కు తెలుపగా డ్రైవర్ స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లాడు చికిత్స పొందుతూ కండక్టర్ శంకర్ మృతి చెందాడు.

## జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని వృద్ధుడు ఆత్మహత్య

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన బెదురు రాజయ్య (75) అనే వృద్ధుడు జీవితంపై విరక్తి చెందిన ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య బాలవ్వ కిందపడి నడుము విరగడంతో బాధ పడుతుండగా, అదే బాధలో జీవితంపై విరక్తి చెందిన రాజయ్య ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు మృతుని కొడుకు బెదురు మల్లేశం ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముస్తాబాద్ ఎస్ఐ కే.శేఖర్ రెడ్డి తెలిపారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామానికి చెందిన తిరుపతి అనే వ్యక్తి గురువారం వడదెబ్బ తగిలి మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరగడంతో ఎండలో తిరగడం వల్ల వడదెబ్బ తగిలి చెందాడు. నిరుపేద కుటుంబ ఉండానికి ఇల్లు కూడా లేని పరిస్థితుల్లో ఉన్నారని, పెళ్లిడుకొచ్చిన కూతురు ఉండటంతో వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## మొగిలిపాలెం ముదిరాజ్ సంఘం నూతన కమిటి నియామాకం..

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

మండల పరిధిలోని మొగిలిపాలెం గ్రామ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తాట్ల తిరుపతి,, ఉపాధ్యక్షులుగా గుర్రం సంపత్, కార్యదర్శిగా గుర్రం శ్రీకాంత్ ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా దయ్యాల రాజ్‌కుమార్, కుభం మధు, తాట్ల సంపత్, గుర్రం పర్శయ్య, దయ్యాల సమ్మయ్య, గుర్రం మల్లయ్యను ఎన్నుకున్నారు. తమ నియామాకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి నూతన కార్యవర్గం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## దాతల సహకారంతో ఎల్లమ్మ గుడి పున నిర్మాణం

**సంస్థాన్‌నారాయణపురం, మే 30 ప్రభాతవార్త** సంస్థాన్‌నారాయణపురం మండలం జనగాం గ్రామంలోని ప్రాచీన శివాలయ ఆవరణలోని ఎల్లమ్మ గుడి పున నిర్మాణంలో భాగంగా గురువారం స్లాబ్ పోశారు. దాతల సహకారంతో ఆలయ పున నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు జగవెల్లి భాస్కర్‌గుప్తా, ఉప్పునూతల రాములు, జంగయ్య, అంజయ్య తదితరులున్నారు.

## గుట్కా అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరించాలి

జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసిన కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రాష్ట్రంలో యువత నిర్వీర్యానికి కారణమవుతున్న మాదక ద్రవ్యాలు గంజాయి, మత్తు పదార్థాలు నిషేధించబడిన గుట్కా విక్రయాలు వినియోగాన్ని పూర్తిగా నిలవరింపచేయబడే విధంగా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు జీవన్‌రెడ్డి గురువారం జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. దేశ భవిష్యత్ బావి నిర్మాతలైన యువత రాష్ట్రంలో నిర్వీర్యానికి కారణమవుతున్న మాదక ద్రవ్యాలు , గంజాయి, మత్తు పదార్థాలను గుట్కా వినియోగాన్ని కూడా ప్రభుత్వం నిషేధించుట హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ , తోపాటు ప్రస్తుతం నిషేధించబడిన గుట్కా కూడా అందుబాటులో లేకుండా విక్రయాలను అరికట్టడంతో పాటు అక్రమ రవాణా వినియోగంపై ఉక్కుపాదం మోపే విధంగా సంబంధిత పోలీస్ డిపార్ట్మెంట్ అలర్ట్ చేయడంతో పాటు మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలకు సంబంధించి కలిగే దుష్పరిణామాలకు సంబంధించి ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారానికి ప్రాధాన్యత కల్పించబడే ఆవశ్యకతను పెంపొందించాలని జీవన్‌రెడ్డి జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషను కోరారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన ఓ యువకుడు అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు వివరాల ప్రకారం పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రాజోజి భూమయ్య రెండవ కుమారుడు రాజోజి రాకేష్ (28) అర్ధరాత్రి కోరుట్ల శివారులోని డీ-40కెనాల వద్ద ద్విచక్రవాహనంపై వస్తుండగా వ్యాన్ ఢీకొనగా తీవ్ర గాయాలతో జగిత్యాలలోని ప్రధాన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని త ండ్రి భూమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు వివరించారు. విషయం తెలిసిన జగిత్యాల ఎమె ్మల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఆస్పత్రికి వెళ్లి మృతుని తండ్రి భూమయ్యను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## పలు గ్రామాలను సందర్శించిన చెన్నమనేని వికాస్ రావు

కథలాపూర్, ప్రభాతవార్త:



కథలాపూర్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర్ స్వామి బ్రహ్మోత్సవాలో భాగంగా స్వామి వారి కల్యాణోత్సవంలో వేములవాడ బీజేపీ ఇంఛార్జ్ ప్రతి ఫౌండేషన్ చైర్మన్ చెన్నమనేని వికాస్‌రావు గురువారం పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో భూషణ్‌రావుపేట గ్రామానికి చెందిన తుమ్మనపల్లి మహేష్ బీజేపీ పార్టీలో వికాస్‌రావు ఆధ్వర్యంలో చేరగా పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన సంక రాజేందర్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను వికాస్‌రావు పరామర్శించారు. ఆయన వెంట కథలాపూర్ మండల బీజేపీ అధ్యక్షుడు కంటె సత్యనారాయణ, ఆలయ చైర్మన్ ఎల్లాల కిషన్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు వెంకటేశ్వర్‌రావు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గంగ్రె విజయ్‌రావు, మల్యాల మారుతి, కాసోజి ప్రతాప్, గాంధారి శ్రీనివాస్, కథలాపూర్ మహేష్, గడ్డం జీవన్‌రెడ్డి, కల్లెడ ప్రసాద్, రాజశేఖర్, బండ అంజయ్య, పాలెపు నరేష్, జిల్లా సత్యం, ఆనందరెడ్డి, తెడ్డు మహేష్, మల్యాల శ్రీకర్, ఎల్లాల సాయిరెడ్డి, ముష్కరి కిషోర్, వల్లకొండ నవీన్ గౌడన, చింతకుంట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తన కొనుగోళ్ళలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహణ సదస్సు

రాయికల్, ప్రభాతవార్త:

రాయికల్ మండలంలోని వస్తాపూర్, అల్యానాయక్ తండా, కట్కాపూర్, దావన్‌పల్లి గ్రామాలలో విత్తనాల కొనుగోళ్ళలో తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి వ్యవసాయ అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఇట్టి సదస్సులో భాగంగా వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు చేసే సమయంలో షాపు నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని, కొనుగోలు తేది, ముగింపు తేదీలను సరిచూసుకోవాలన్నారు. మండల వ్యవసాయాధికారి ముక్తేశ్వర్, ఏఈవోలు పద్మావతి, రాజేష్, ముత్తయ్య, రైతులు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాలలో గెస్ట్ పోస్టులకై ధరఖాస్తు చేసుకోండి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ గురుకల పాఠశాల్లో ఖాళీగా ఉన్న గెస్ట్ టీచర్లు,లెక్చరర్లు పోస్టులకై ధరఖాస్తు చేసుకోవాలని ఆయా పాఠశాల ప్రిన్సిపల్స్ కోరారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో మల్యాల,పెద్దపూర్ క్యాంపులోని తెలంగాణ గురుకుల పాఠశాల్లో కళాశాల్లో సంస్కృతం(2),గణితం(2),భౌతిక శాస్త్రం(2),రసాయన శాస్త్రం (2),వృక్ష శాస్త్రం (2),జంతు శాస్త్రం (2),లను బోధించుటకు సంబందిత సబ్జెక్టులలో పిజి బియిడి కలిగి ఉన్న అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరుతున్నామని ప్రిన్సిపల్స్ పేర్కొన్నారు. అలాగే గురుకుల పాఠశాలలో బోధించుటకు టిజిటిలో సంస్కృతం (1),హింది(1),ఆంగ్లం (1),గణితం (2),పిజిటి గణితం (1),బయోసైన్స్(2),సోషల్ (2),పిజిటి సోషల్(1) పిఈటి (1) పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇంగ్లీష్‌లో బోధించే ప్రావీణ్యత కలిగిన వారు అనుబవం కలిగిన వారిని డెమో ద్వారా ఎంపిక చేయబడతారని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 6లోగా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## సానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్


జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మున్సిపల్ అధికారులు శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జగిత్యాల మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మన్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలో రానున్న వర్షాకాలం దృష్ట్యా సానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని వార్డులలో కాలనీలలో ప్రజలకు వరద నేటితో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలో ప్రజల ఆరోగ్య దృష్ట్యా రానున్న వర్షాకాలంలో విష జ్వరాలు బారిన పడకుండా సానిటేషన్ పరంగా ఎలాంటి ఇబ్బంది కలగకుండా డ్రైనేజి వర్షాకాలంలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలని 48 వార్డులకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రత్యేకంగా పర్యవేక్షించాలని పేర్కొన్నారు రజనీకాంత్,ఆరుముల్ల పవన్ తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

పెగడపల్లి,ప్రభాతవార్త :



పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలను ఘన ంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, మండల ప్రదాన కార్యదర్శి చాట్ల విజయభాస్కర్, టౌన్ ప్రెసిడెంట్ ప్రశాంత్ యూత్ అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, జిల్లా యూత్ ప్రదాన కార్యదర్శి కొండం మదుసూదన్‌రెడ్డి, కార్యదర్శి జీల రాకేష్‌యాదవ్, నాయకులు కడారి తిరుపతి, తోట మల్లేశం, దీకొండ మహేంధర్, శ్రీరామ్ అంజయ్య, పెద్ద మల్లారెడ్డి, ఇస్లావత్ రవినాయక్, వెల్మ బలరాం రెడ్డి, కట్ల సత్తయ్య, కట్ల శ్రీనివాస్, నీరటి రాజేంధర్, పుల్కం జలపతి, వంశీధర్‌రావు, బొమ్మగాని జితేందర్‌గౌడ్, జేరిపోతుల బాబు, బొడ్డు రమేష్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ఇండియన్ ఆర్మీ టెక్నికల్‌లో సత్తాచాటిన అనాస్

కోరుట్ల, ప్రభాతవార్త



ఇండియన్ ఆర్మీ టెక్నికల్, జీడీ రిజల్ట్ గురువారం ప్రకటించగా ఈ ఫలితాల్లో కోరుట్ల చెందిన మహమ్మద్ అనాస్ సత్తా చాటాడు. ఇండియన్ ఆర్మీ టెక్నికల్ విభాగంలో తెలంగాణలో 25మంది యువకులు అర్హత పొందడంతో మహమ్మద్ అనాస్ టెక్నికల్ విభాగంలో ఎంపికయ్యాడు. అనాస్ త ండ్రి మహమ్మద్ రఫీ కోరుట్ల పాలిటెక్నిక్ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఆరీ ్మ టెక్నికల్ విభాగంలో కోరుట్ల యువకుడు అర్హత సాధించడంతో పలువురు అభినందనలు తెలిపారు.

## నేడు బీడీ టేకేదారుల సమస్యలపై సమావేశం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త




బీడీ టేకేదారుల కమిషన్ రేట్, ఇతర సమస్యల పరిష్కారం కోసం రెండో విడుత చర్చలు బీడీ యాజమానుల సంఘం ప్రతినిధులతో నిజామాబాద్‌లోని నిఖిల్‌సాయి ఇంటర్నేషనల్ హోటల్‌లో సమావేశం నిర్వహిస్తున్నారని నాయకుడు సుతారి రాములు తెలిపారు. ఈ నెల 20న నిర్వహించిన సమావేశంలో చర్చలు కొనసాగగా 18రూపాయల కమిషన్‌పై నాలుగు రూపాయలు పెంచుటకు సానుకూలంగా ముందుకు వచ్చారన్నారు. నేడు జరిగే సమావేశంలో యాజమానులు అనుకూలంగా స్పందించే అవకాశం ఉందన్నారు.

## శ్రీఅయ్యప్పస్వామి ఆలయాభివృద్ధికి ఆర్థికసాయం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి, జ్ఞానసరస్వతీ మాతా ఆలయ రక్షణకై ప్రహారిగోడ, సిబ్బంది, స్వాములకు వసతి గృహాల నిర్మాణాలకు విరాళాల సేకరణ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ క్రమంలో ఆలయ అభివృద్ధికి దేవాలయ కమిటీ సహాయ కార్యదర్శి, శ్రీరామ్ చిట్‌ఫండ్ డెవలప్మెంట్ ఆఫీసర్ కాసు క్రాంతి కుమార్-పావనలక్ష్మీ దంపతులు రూ. 51వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ విరాళాల సేకరణలో భాగంగా ఆలయ అభివృద్ధికి ఇప్పటి వరకు రూ. 8లక్షల 18వేల 928లు చందారూపంలో వచ్చినట్లు ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త



# గ్రూప్-I పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 పరీక్ష ప్రతిష్టాత్మకంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.గురువారం రోజున ఐడివోసి కాన్ఫరెన్స్ లో హాల్‌లో కోర్ గ్రూప్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్షను టిజిపిఎస్‌సి నిబంధన ప్రకారం నిర్వహించాలని అన్నారు.పరీక్ష నిర్వహణకు 22 మంది చీఫ్ సూపర్ ఇంటెండెంట్‌లు,22 మంది పరిశీలకులు,22 మంది డిపార్టుమెంట్‌లు అధికారులను నలుగురు రూట్ అధికారులు నలుగురు సహాయ రూట్ అధికారులు,నలుగురు ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు,157 మంది ఐడెంటిఫికేషన్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు.జిల్లాలో 22 పరీక్ష కేంద్రాల్లో జగిత్యాలలో 18,జెఎన్టీయులో ఒకటి,కోరుట్లలో



3 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ గ్రూప్ పరీక్షకు 7692 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు.ఈ పరీక్షకు నోడల్ అధికారిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్‌ను నియమించినట్లు తెలిపారు.జూన్ 9న జరిగే పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 9 గంటల నుండి పరీక్ష కేంద్రాలకు నిషిత పరిశీలన చేసి పంపించడం జరుగుతుందని ఉదయం 9.30 లకు బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులెవరు అనుమతి లేని వస్తువులు పరీక్ష హాల్‌లోకి తీసుకువెళ్లరాదని తెలిపారు.ప్రతి పరీక్ష కేంద్రంలో కనీసం మూడు సిసి కెమెరాలు అమర్చడం అవసరమైన పక్షంలో అదనంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఆయా పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లను సంబంధిత తహాశీల్దార్లు పరిశీలించాలని పేర్కొన్నారు.పరీక్ష కేంద్రాలకు గ్రామీణ ప్రాంతం నుండి వచ్చే రూట్లలో సమయానికి ముందే ఆర్టీసి బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసి డిపో మేనేజర్‌ను ఆదేశించారు.పరీక్ష నిర్వహించి సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా సరఫరాలో అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి కేంద్రంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని,బందోబస్తు ఏర్పాటు చేయాలని,అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురావద్దని,ఉదయం 9 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అన్నారు.జూన్ 3 నుండి 11 వరకు జరిగే పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షను కూడా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.జిల్లాలో సుమారు 700 మంది విద్యార్థులు మూడు పరీక్ష కేంద్రాల్లో పరీక్ష రాయనున్నారని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్,రీజనల్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్, ఆర్డీవోలు, పి.మదుసూదన్, ఆనంద్‌కుమార్, డిఎస్పీ రవీంధర్,డిఎమ్ఎచ్‌వో శ్రీధర్,ఆర్టీసి డిపో మేనేజర్ సునీత,తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ఆటో డీకొని తీవ్ర గాయాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రంలో ద్విచక్ర వాహనం ఆటో డీకొన్న ఘటనలో ఇరువురికి గాయాలయ్యాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అగ్గిమల్ల గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ అంజయ్య బస్టాండ్ ప్రాంతంలో ఆటోలో స్థానిక మెడికల్ షాపు వైపు క్రాస్ చేస్తుండగా గుంజపడుగు గ్రామానికి చెందిన చీకటి నరేష్ అతని మిత్రుడు బైక్‌పై నల్లగుట్ట నుండి గుంజపడుగుకు వెళుతుండగా ఆటో,ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొనడంతో ఆటో డ్రైవర్ అంజయ్య కాలు నుజ్జు నుజ్జు అయ్యింది.నరేష్ కాలు విరిగింది.వారిని 108 అంబులెన్స్‌లో సిబ్బంది మహేష్,రాజశేఖర్‌లు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## క్రీడాభివృద్ధి కోసం కృషి చేస్తా

### డిపిఎల్ టోర్నీ ముగింపు కార్యక్రమంలో లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త :

క్రీడాభివృద్ధి కోసం ప్రభుత్వ పక్షాన తన వంతు నిరంతరం కృషి చేస్తానని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురికి చెందిన హిందూ సేన ఆధ్వర్యంలో కొద్ది రోజుల నుండి నిర్వహిస్తున్న ధర్మపురి ప్రీమియర్ లీగ్స్ క్రికెట్ టోర్నీ గురువారం ముగిసింది.ఫైనల్ మ్యాచ్‌లో భార్గవ్ 11 జట్టు విజయం సాధించగా రంజిత్ 11 జట్టు రన్నర్స్‌గా నిలిచింది.ఇరుజట్ల క్రీడాకారులకు లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ప్రైజ్ మనీతో పాటు కప్స్ షీల్డులు పంపిణీ చేయించారు.గెలుపొందిన జట్టుకు రూ.8 వేలు రన్నర్స్‌గా నిలిచిన చెట్టుకు రూ.6 వేలు అందించారు.అలాగే టోర్నీ బెస్ట్ బ్యాట్మెన్‌గా సందీప్‌కు బహుమతి అందించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ క్రీడాకారులను అభినందిస్తూ ప్రతిభగల క్రీడాకారులకు జిల్లా,రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయికి వెళ్లేందుకు తన వంతుగా ప్రోత్సాహం అందిస్తానని హామీ ఇచ్చారు.అలాగే ఇట్టి టోర్నమెంట్‌కు సహకరించిన జక్కు రవీంధర్,వేములు రాజేష్,విద్యాభారతి స్కూల్ నిర్వాహకులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్,జక్కు రవీంధర్ చిలిముల లక్ష్మణ్,హిందూ సేన నిర్వాహకులు,కలకోట లక్ష్మణ్,అప్పం తిరుపతి,బాకీ అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట స్టేజీ వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బావునే దత్త(25) మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి గ్రామానికి చెందిన దత్త అనునతడు తన యజమాని యొక్క కొడుకు కుమ్రా కోటేష్ అను నతడిని బుధవారం రోజున రాత్రి అందాద ఏడున్నర గంటలకు టెట్ ఎగ్జామ్ రాయడానికి ఉట్నూర్‌లో బస్సు ఎక్కించినాడు.కాగా తన యజమాని బింబి తనకు ఫోన్‌చేసి తన కొడుకును ఇంటికి తీసుకురమ్మని చెప్పగా తమ బామ్మర్ది దత్త తన యజమాని కొడుకును తీసుకురావడానికి తన బైక్ టిఎస్01 ఇక్యూ 8937 గల దానిపై ఆ బస్సు వెనుకాలఫాలో అవుతూ వెల్లినాడని,రాత్రి అందాద 11.20 గంటలకు కిషన్‌రావుపేట స్టేజీ వద్దకు చేరుకునే సరికి కరీంనగర్ వైపు నుండి వస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ స్తంభంపల్లి గ్రామానికి చెందిన చింతల రమేష్,అట్టి ట్రాక్టర్‌ను అతివేగంగా అజాగ్రత్తగా నడిపి తన బామ్మర్ది బైక్‌కు టక్కరి ఇవ్వగా తన బామ్మర్దికి తలకు చేతులకు కాళ్లకు బలమైన రక్త గాయాలై అక్కడి కక్కడే చనిపోయాడు.మృతుని బావ శృతి కార్ అశోక్ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉమాసాగర్ తెలిపారు.

## గౌడ కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటాం

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

### దగ్ధమైన ఈతవనాన్ని పరిశీలించిన లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బుగ్గారం మండలం సిరికొండ గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో సుమారు 1200కిపైగా ఈత చెట్లు దగ్గం కాగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గురువారం దగ్ధమైన ఈత వనాన్ని మండల నాయకులతో కలిసి పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్తయ్యతో నష్టపరిహారం గురించి మాట్లాడారు.ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో సిరికొండ గ్రామంలో సుమారు 1200 పైగా ఈత చెట్లు కాలిపోవడం చాలా బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు.నష్టపోయిన గౌడ కులస్తులను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు.అదే విధంగా గ్రామంలోని పలు సమస్యలను విప్ దృష్టికి తీసుకురాగా ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేముల సుభాష్,జెడ్పిటిసి రాజేంధర్,మాజీ సర్పంచులు తిరుపతి,అశోక్‌రావు,ఎన్నం కిషన్‌రెడ్డి,పార్టీ నాయకులు సిగిరి అంజిత్,మహేష్,సత్తయ్య,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భీరయ్య పట్నాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



మండలంలోని రంగదామునిపల్లిలో ఘనంగా బీరయ్య పట్నాలు కొనసాగుతున్నాయి.బీరయ్య పట్నాలలో భాగంగా నాగవెల్లి పట్నం జరిగింది.కురుమ సంఘ సభ్యులు,మహిళలు,యువతులు భక్తి శ్రద్దలతో అంగరంగ వైభవంగా బీరయ్య పట్నాలను నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో కాశ గంగాధర్ బిసి సెల్ మండల అధ్యక్షుడు లచ్చయ్య,తేజ,మస్కం ఆంజనేయులు,సిహెచ్ లచ్చిరెడ్డి,కురుమ సంఘ సభ్యులు,జోగుల మహేష్,గుంటి మల్లయ్య,రాజయ్య,కడారి హనుమంతు,లక్ష్మణ్ పాల్గొన్నారు.

## చెరువుల కబ్జాకు సంబంధించి ఎమ్మార్వోకు వినతిపత్రం

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని గ్రామ పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా చాలా వరకు చెరువులను కబ్జా చేస్తున్నారు.దీని వల్ల రానున్న రోజుల్లో చెరువులు అంతరించి పోయి తీవ్ర నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నదని అందువల్ల కబ్జాకు గురి అవుతున్న అన్ని చెరువులను సర్వే చేయించి హద్దులు వేయించగలరని బీర్‌పూర్ యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి భూములైన ఎవరు కబ్జాకు పాల్పడకుండా పార్టీలకు అతీతంగా కలిసి పోరాడాలని గ్రామ అభివృద్ధికి మండలంలోని ప్రభుత్వ భూముల కొరత ఉందని కబ్జాకు గురి అవడం వలన మండల అభివృద్ధిలో వెనుకబడుతుందని యువ చైతన్య యూత్ సభ్యులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు కాల్వ హరీష్,కార్యదర్శి శ్రీకాంత్,సభ్యులు మహేష్,అరుణ్,నరేష్,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బుగ్గ భీమన్న ఆలయంలో పూజలు

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌ఫూర్ మండలం చెర్లపల్లి గ్రామంలోని బుగ్గ భీమన్న దేవాలయంలో పూజలు ఘనంగా నిర్వహించారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా బుగ్గ భీమన్నకు చర్లపల్లి గ్రామ ప్రజలు తమ మొక్కులు చెల్లించుకున్నారు.గతంలో బుగ్గ భీమన్న ఆలయం గుడిసెలో ఉండేది.తుంగూర్ గ్రామానికి చెందిన దాత ఒగుల అజయ్ సహకారంతో గుడి నిర్మాణం చేసి ఈ సంవత్సరం ఘనంగా పూజలు నిర్వహించారు.తమ గ్రామంతో పాటు చుట్టు ప్రక్కల గ్రామ ప్రజలకు పాడి పంటలకు ఎటువంటి లోటు లేకుండా సకాలంలో వర్షాలు కురువాలని దేవుణ్ణి వేడుకున్నారు.పంచ పాండవులలో ఒకడైన భీమన్న ఎప్పుడు గిరిజనులతో ప్రేమానురాగాలతో మొదలుతూ వార యోగ క్షేమాలు చూసుకునేవాడు దానికి గుర్తుగా బుగ్గ భీమన్నకు పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుంది.ఈ కార్యక్రమంలో చర్లపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.వొద్దిపర్తి మధు కుమర ఆచార్యులు బుగ్గ భీమన్నకు పూజలు నిర్వహించారు.

# ఘనంగా దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పుట్టిన రోజు పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, తుమ్మనపల్లి రాంప్రసాద్, కో ఆప్షన్ మార్గం గంగాధర్, మాధవరెడ్డి, షేక్, బత్తుల భరత్, జాకీర్, నరేష్, మన్నె గంగాధర్, ప్రసాద్, సురేష్, ఎల్లేశం, రజక్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు ఆదేశాల మేరకు వారి నివాసంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసన సభవ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా, వేములవాడ దేవస్థాన మాజీ డైరెక్టర్ కూన గోవర్ధన్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందే మారుతి, ఎన్ఎస్‌యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్, ఆనంద్‌రెడ్డి, తోగిటి నాగరాజు, ముద్దం ప్రశాంత్, కోరే రాజ్‌కుమార్, యండి. మాజీద్, సమీర్, చింటు, అరుణ్, మణి, జగదీష్, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

**ఘనంగా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు**

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ కన్వీనర్ (మైనార్టీ డిపార్ట్‌మెంట్) అబ్దుల్ హఫీజ్, మండల వైస్ ప్రెసిడెంట్ ఇల్లేందుల రాజు, పట్టణ కార్యదర్శి కంబ సురేషన, జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ పొట్ట ప్రేమ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు షేక్ ఇమామ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం:** కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడా శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీదర్ బాబు జన్మదిన వేడుకలను ఇబ్రహీంపట్నం గ్రామ శివారులోని మిచ్చిమ్మ ఆశ్రమంలో గురువారం పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరిపారు. అనంతరం అక్కడి పిల్లలకు బుక్స్, పెన్నులు, స్వీట్స్ పంపిణీ చేశారు. మండల కేంద్రంలో, వేములకుర్తిలో టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు ఆదేశాల మేరకు శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల దీపక్ రాజ్, భాస్కర్ రెడ్డి, బైండ్ల శ్రీకాంత్, ప్రమోద్, రాజశేఖర్ యాదవ్, కూన రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్:** టీపీసీసీ డెలిగేట కల్వకుంట్ల సుజిత్‌రావు ఆదేశాల మేరకు మల్లాపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి పేద మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి, రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డీనేటర్ వాకిటీ సత్యంరెడ్డి, టీపీసీసీ ఫిషేర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు దామెర రాజశేఖర్‌రెడ్డి, జిల్లా మైనార్టీ కాంగ్రెస్ కార్యదర్శి యండి రఫి, బీసి సెల్ మండల ప్రధాన కార్యదర్శి పోగుల నారాయణ, ఎంపీటీసీ మైస లక్ష్మీ, మాజీ ఎంపీటీసీ అశోక్, యండి పాషా, ఇప్పపల్లి గణేష్, దండవేణి నర్సయ్య, మిట్టపల్లి మహేష్, బద్దం సుధాకర్, గంధం రాజేశం, దామ రాజేష్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శిగా బొమ్మల శంకర్

**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:** బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా బొమ్మల శంకర్‌ను నియమించిన జాతీయ అధ్యక్షులు జాజాల శ్రీనివాస్ గౌడ్ కరీంనగర్‌లో సమావేశం ఏర్పాటు చేసుకొని వివిధ జిల్లా నాయకుల సమక్షంలో బొమ్మల శంకర్ నియమించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవిని అప్పజెప్పిన జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ నాపై నమ్మకంతో ఈ పదవిని ఇచ్చినందుకు సేవా చేసే భాగ్యం కల్పించినందుకు ఈ సొసైటీలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తక్షణమే స్పందిస్తూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో నల్ల వెంకటేశ్వర్‌లు, మాచర్ల సదానందం, పోతు సత్యనారాయణ, బాలే అజయ్‌కుమార్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## 17 ఏళ్ల ఆపూర్వ ఆత్మీయ సమ్మేళనం

**మల్లాపూర్, ప్రభాతవార్త:** మల్లాపూర్ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-2007 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు మల్లాపూర్ మండల కేంద్రంలో ఉన్న కేఎంఆర్ గార్డెన్‌లో గురువారం పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన పూర్వ విద్యార్థులకు ఘన సన్మానం నిర్వహించారు. మెమెంటోళ్ళు, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మనపల్లి విష్ణు, మేడి వినోద్, ముత్యాల రమేష్, రాజుచారి, ముత్యాల రాజశేఖర్, బేతపు వినోద్, చింత మౌనిక, తోట ఉమా, అర్చన, ఉమా, నిరోష, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సంజయ్ గెలుపును ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకుల అసత్య ఆరోపణలు




**మెట్‌పల్లి ఎంపీపీ మారు సాయిరెడ్డి**

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గెలుపును ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మెట్‌పల్లి ఎంపీపీ మారు సాయిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు చేసిన అభివృద్ధి పనుల ద్వారానే నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా విద్యాసాగర్‌రావును గెలిపించుకున్నారని, ఐదవ సారి కల్వకుంట్ల సంజయ్ కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందడంతో కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన అన్నారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కనబడటం లేదా అని, అవినీతి ఎక్కడ జరిగిందో నిరూపణ జరపాలన్నారు. లేకుంటే నియోజకవర్గంలో ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై కాంగ్రెస్ పార్టీ పెద్ద నాయకులు చేస్తున్న ఆరోపణలను ఖండిస్తున్నామని అన్నారు. ప్రజల మద్దతుతో గెలిచిన సంజయ్ గెలుపును ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దరిశెట్టి ప్రవీణ్, మొరపు తేజ, వెంకటేష్, ప్రణయ్ గౌడ్, శ్యామ్, నరేష్, సతీష్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త
ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## ప్రభుత్వం రైతుల సమస్యలను తీర్చాలి



**మల్లాపూర్, ప్రభాతవార్త:** కోరుట్ల నియోజకవర్గంలో రైతులందరికీ సకాలంలో విత్తనాలు ఎరువులు అందించకపోవడం వల్ల రైతులందరూ రోడ్ల మీదికి వచ్చి ధర్నా చేసే పరిస్థితి వచ్చిందని రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గ రైతులకు జీలుగు, జనుము, పెసర విత్తనాలు సరిపడా ఎరువులను అందుబాటులోకి తేవాలని అలాగే రైతు బంధు నిధులను జూన్ మొదటి వారంలో విడుదల చేయాలని మల్లాపూర్ బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. తక్షణమే రెండు డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించాలని లేనియెడల రైతులు రోడ్లపై నిరసన చేసే పరిస్థితి వస్తుందని ప్రభుత్వం రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, మండల ఉపాధ్యక్షులు లవంగ శివ, బీజేవైఎం మండల అధ్యక్షులు పందిరి నాగరాజు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు గజ్జి శ్రీను, మండల కార్యవర్గ సభ్యులు మంగలి రాములు, బీజేపీ సీనియర్ నాయకులు డబ్బా రాజారాం, పట్టణ అధ్యక్షులు సోమాశ్విన్, బూత్ అధ్యక్షులు బద్దం హనుమాన్లు, ఎర్ర రాజు, జలపతి తదితరులు పాల్గొన్నారు.

## అప్రకటిత విద్యుత్ కోతలతో ఇబ్బందులు



**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:** మండలంలో గల నెల రోజుల నుండి అప్రకటిత విద్యుత్ కోతలకు ప్రజలు, వృద్ధులు, స్త్రీలు, పిల్లలు ఇబ్బందులకు గురి అవుతున్నారని ఇబ్రహీంపట్నం బీజేపీ మండల అధ్యక్షుడు బాయి లింగారెడ్డి ఆరోపించారు. 45 డిగ్రీ ఉష్ణోగ్రతల సమయంలో ఉక్కపోతలో గంటల కొద్ది విద్యుత్ నిలిపివేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని అన్నారు. ఉచిత విద్యుత్ హామీ మాట దేవునికి ఎరుగు కనీసం నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పుడే ఇంత సంక్షోభంలో ఉన్న విద్యుత్ శాఖ రానున్న కాలంలో వ్యవసాయానికి కావాల్సిన విద్యుత్‌ని ఎలా అందిస్తారో చెప్పాల్సిన అవసరం విద్యుత్ అధికారులు, అధికార పార్టీ నాయకులపై ఎంతైనా ఉందని అన్నారు. ఇప్పటికైనా కోతలు లేకుండా విద్యుత్ అందిస్తారా.. లేకుంటే మండల బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో అన్నిసబ్ స్టేషన్‌లలో ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు.

## అంగరంగవైభవంగా వేణుగోపాలస్వామి తిరుకళ్యాణం

**రఘునాథపల్లి, మే 30 ప్రభాతవార్త :** కోర్కెలు తీర్చే స్వామిగా ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం గురువారం అంగరంగవైభవంగా జరిగింది. రఘునాథపల్లి మండలం కొమ్మల గ్రామంలో ఆలయ అర్చకులు అనిల్‌బాబు నేతృత్వంలో పూజారులు వేదమంత్రాలతో కళ్యాణాన్ని జరిపారు. కళ్యాణ వేడుకలు గ్రామస్తులతోపాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి ఎంతో విశిష్టత ఉన్నదని, ప్రతీ ఏడాది మూడురోజులపాటు ఇక్కడ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారని, కళ్యాణం సందర్భంగా అశేష భక్తజనం హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు గోపాల బాబు, మాజీసర్పంచ్‌లు సుల్తాన్ నరసింహారెడ్డి, వల్లాల అశోక్, వల్లాల ఉపేందర్, పెంట సుమన్, ఉపేందర్, తాటికొండ వెంకటేష్ యాదవ్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపోందించుకోవాలి

## జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్

## మూడనమ్మకాలు, మంత్రాలు నమ్మి ఇబ్బందులకు ఎదుర్కోవద్దు



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:
జిల్లాలోని ప్రజలు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిచుకోవాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అదేశాల మేరకు జిల్లాలో పలు పాంత్రాలలో మంత్రలు చేతబడి వంటి దోంగ బాబలను గురువారం ఏకకాలంలో దాడులు నిర్వహించి 11 మందిపై కేసులు 09 మంది బెండవర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మంత్రాల చేతబడిల వంటి పలు పిర్యాదులపై వచ్చిన నేపథ్యంలో దాడులు నిర్వహించి వారిని అరెస్టు చేయడం జరిగిందని అన్నారు. మూడనమ్మకాలు, చేతబడి మంత్రాలు నమ్మి ఇబ్బందులోకి వెళ్లవద్దని ముఖ్యంగా ఇలాంటివి నమ్మడం వల్ల కుటుంబాలు చిన్నా భిన్నా మవుతున్నాయన్నారు. ప్రతి వ్యక్తి చదువుకొని విజ్ఞానాన్ని పెంపోందించుకోవాలని సూచించారు. అనారోగ్యం పాలైన వ్యక్తులు భూతవైద్యులను ఆశ్రయించకుండా ఆసుపత్రిలో చేరి వైద్యం చేయించుకోవాలని సూచించారు. సాంకేతిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటునన రోజుల్లో నిరక్షరాస్యులతో పాటు కోంత మంది చదువుకున్న వారు కూడా మూడ నమ్మకాలకు లోనై ఆర్ధికంగా మానసికంగా నష్టపోతున్నారని అన్నారు. చేతబడి మంత్రాల, మూడనమ్మకాల పేరుతో ఎవరినైన ఇబ్బందులకు గురి చేస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదుల చేయాలని అన్నారు.

# ఆంజనేయస్వామి భక్తులకు అన్నదానం



కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :
కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని హరిహర దేవాలయములో గురువారం ఆంజనేయస్వామి మాలధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమం మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్ నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన భక్తులు ఆలయంలో ఆంజనేయస్వామి పూజలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఓరుగంటి కొమురయ్యగౌడ్, మాదాసు సతీష్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు అల్లం దేవేందర్, నాయకులు సబ్బని రాజమల్లు, శివరామకృష్ణ, ఏనగంటి రవి, కటుకూరి రాజిరెడ్డి, హనుమాన్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై వివక్ష చూపిస్తే కఠిన చర్యలు

## - తహసీల్దార్ జే, స్వర్ణ



ఎలిగేడు, ప్రభాతవార్త :
గ్రామాల్లో దళితులపై కుల వివక్ష అసమానతులు పాటిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎలిగేడు తహసీల్దార్ జే. స్వర్ణ అన్నారు. గురువారం ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దళితులతో సమావేశమై గ్రామంలో ఎవరైనా కుల వివక్ష పాటిస్తున్నారా అని అడిగి తెలుసు కున్నారు. అందరూ కలిసిఉండి గ్రామాన్ని అభివృద్ధిచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.


# మరమ్మతుకు నోచని వాటర్ ట్యాంక్..!

తరిగొప్పుల, మే 30 ప్రభాతవార్త :
తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక మార్కండేయ స్వామి దేవాలయం వద్ద ఉన్న ఓవర్‌హెడ్ వాటర్‌ట్యాంక్ మరమ్మతుకు నోచక శిథిలదశకు చేరుకుంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో 25సంవత్సరాల క్రిత ట్యాంక్ నిర్మాణం జరిగింది. ప్రస్తుతం దీని ద్వారానే ప్రజలందరికి మిషన్‌భగీరథ మంచినీరు అందుతుంది. కాగా, వాటర్ ట్యాంక్ పైకి వెళ్లేందుకు ఏర్పాటుచేసిన మెట్లు, రెయిలింగ్ పూర్తిగా దెబ్బతింది. దీంతో పైకివెళ్లి వాటర్‌ట్యాంక్ శుభ్రం చేయడానికి వీలు లేకుండా ఉంది. దీంతో చాలా రోజులుగా శుభ్రం చేయకపోతే ట్యాంక్‌లోని నీరు కలుషితమై నీటితో ఏదైనా ప్రమాదం జరిగితే భారీనష్టం ఏర్పడుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈవిషయమై వాటర్‌ట్యాంక్‌కు త్వరితగతిన మరమ్మతులు నిర్వహించి ట్యాంక్‌ను శుభ్రంచేసి తద్వారా మంచినీటిని అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు 85మంది విద్యార్థుల గైర్హాజరు

## డీఐఈవో ఆంజనేయరాజు

జనగామ టౌన్, మే 30 ప్రభాతవార్త :



ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయసంవత్సరం అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ఐదవరోజైన గురువారం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ పరీక్షల్లో మొత్తం 85మంది విద్యార్థిని విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఐఈవో ఆంజనేయరాజు తెలిపారు. ఈసందర్భంగా డీఐఈవో ఆంజనేయరాజు మాట్లాడుతూ శుక్రవారం నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం కాగా, గురువారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విద్యార్థులు మొత్తం 731మంది హాజరు కావాల్సి ఉండగా 41మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 690మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. అలాగే ఒకేషనల్ పరీక్షలకు హాజరు కావాల్సిన మొత్తం విద్యార్థులు 339మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 24మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 315మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు మొత్తం 366మంది విద్యార్థులకు గాను 14మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు కాగా 352మంది హాజరయ్యారు. అలాగే ఒకేషనల్ పరీక్షలకు మొత్తం విద్యార్థులు 137మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 6మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు కాగా 131మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. గురువారం ఉదయం జరిగిన ప్రథమ సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు విద్యార్థుల సంఖ్య 1,070మంది విద్యార్థులకు గాను 65మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 1,005మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు విద్యార్థుల సంఖ్య 503మంది విద్యార్థులకు గాను 20మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 483మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు డీఐఈఓ తెలియచేశారు.

# కురుమ గొంగడికి యునెస్కో గుర్తింపుపై హర్షం

పాలకుర్తి, మే 30 ప్రభాతవార్త :
తెలుగురాష్ట్రాల్లో కురుమల సామాజిక వర్గానికి సాంప్రదాయ వస్త్రంగా వస్తున్న గొంగడిని యునెస్కో గుర్తిస్తు బుధవారం ఆదేశాలు జారీచేసింది. ఈసందర్భంగా కురుమ యువచైతన్య సమితి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పేర్ని ఉషారవి కురుమ రఘునాథపల్లి ఎంపీటీసీ కురుమ సంఘం నాయకులు, తదితరులు హర్షం వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 47విశిష్ట చేనేత సాంప్రదాయ వస్త్రాలు ఉన్నట్లు గుర్తించింది. చలికాలంలో వెచ్చగాను, ఎండాకాలంలో చల్లగాను, వర్షాకాలంలో మనిషిని తడవకుండా ఉండడం తదితర కారణాలతో గొంగడికి ఇందులో ప్రత్యేకస్థానాన్ని ఇస్తున్నట్లు యునెస్కో ప్రతినిధులు తెలిపారు.






# పద్మనగర్‌లో నూతన ఫర్టిలైజర్, సీడ్స్ దుకాణం ప్రారంభం

## దుకాణంను ప్రారంభించిన ఎంపిపి పడిగెల మానస



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.
తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్‌కు చెందిన సావనపల్లి వెంకటేష్ అనే యువకుడు నూతన ఫర్టిలైజర్స్, సీడ్స్ దుకాణం పద్మ నగర్‌లో ఏర్పాటు చేయగా, సింగిల్ విండో చైర్మన్ బండి దేవదాస్ గౌడ్, అంకుసాపూర్ ఎంపిటిసి కరకబోయిన కుంటయ్య స్థానిక నేతలతో కలిసి ఎంపిపి మానస ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, మందులు అందించాలని పేర్కొన్నారు. నూతన దుకాణం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ డైరెక్టర్ కుర్మ రాజయ్య, సావనపల్లి బాలయ్య, భాస్కర్ రెడ్డి, ఫ్యాక్స్ సిఈవో నరేష్, స్థానిక నేతలు, రైతులున్నారు.

# ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.
సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక టెక్స్‌టైల్ పార్క్ గేట్ ముందు టెక్స్‌టైల్ పార్క్ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్ సిఐటియు జెండాను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్మిక హక్కుల కోసం అహర్నిషలు పోరాడే ఏకైక యూనియన్ సిఐటియు అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జెల్ల సదానందం, ఆడేపు శుభశేఖర్, సుంకటి మహేష్, కనకయ్య, రమేష్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# ఘనంగా ఐటి శాఖ మంత్రి జన్మదిన వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :
సిరిసిల్ల పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఐటి శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం మంత్రి జన్మదిన సందర్భంగా గాంధిచౌక్‌లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్, స్వీట్లు పంచుకొన్నారు. ఈ కార్యక్రమంలో మాజి పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, సూర దేవరాజు, గడ్డం నర్సయ్య, చంద్రకళ, లక్ష్మినారయణ, అకునూరి బాలరాజు, ప్రసాద్, వెంకటరమణ, నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# విలాసాగర్ గ్రామపంచాయతీని సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామపంచాయతీ కార్యాలయంతో పాటు గ్రామపంచాయతీ చేసిన అభివృద్ధి పనులను జిల్లా పంచాయతీ అధికారి ఏ. రవీందర్ గురువారం సందర్శించారు. గురువారం స్థానిక ఎంపిడివో సతీష్ కుమార్ విలాసాగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి మనోహార్ రెడ్డితో కలిసి గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం, కంపోస్ట్ షెడ్, వైకుంఠ ధామం, నర్సరీ, క్రీడా ప్రాంగణాలను జిల్లా పంచాయతీ అధికారి తనిఖీ చేశారు. గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన వివిధ రకాల పనులను పంచాయతీ అధికారి పరిశీలించి పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఎంపివో సతీష్ కుమార్ తెలిపారు.



# నిలిచిపోయిన బిట్టుపల్లి చెరువు మట్టి తరలింపు

**- కలెక్టర్ ఆదేశాలతో ఉత్తర్వులు జారీచేసి ఇరిగేషన్ అధికారులు**

**మంథని - ప్రభాతవార్త:** మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలోని పెద్దచెరువునుండి మట్టి తరలింపు వ్యవహారం వివాదం కావటంతో మట్టి తరలింపు లో అక్రమాలు జరిగాయని పలువురు జిల్లా కలెక్టర్‌తో పాటు రాష్ట్రస్థాయిలో ఫిర్యాదు చేయటంతో విచారణ జరిపించిన జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నీటిపారుదల శాఖ అధికారులు చెరువునుండి మట్టి తరలింపును నిలిపివేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన అక్షయ్ బ్రిక్స్‌తో పాటు మరో 7సంస్థల నుండి బిట్టుపల్లి పెద్దచెరువును ఇటుకబట్టీల కోసం 80వేల టన్నుల మట్టికోసం దరఖాస్తు చేసుకొని కేవలం 10వేల టన్నుల మట్టికి సీనరేజ్‌చెల్లించి మట్టి తరలింపు పనులు చేపట్టారని ఫిర్యాదులు చేశారు. అదేవిధంగా పూర్తిగా నిబంధనలను పక్కన పెట్టి మట్టి తరలింపునకు అనుమతులు ఇచ్చారని ఏలాంటి రక్షణ చర్యలు లేకుండా వాహానాల నంబర్లు లేకుండా డంపుల ఏర్పాటు అదేవిధంగా ఓవర్‌లోడ్‌తో రవాణా చేయటంతో పాటు చెరువులో లోతుగా మట్టి తవ్వటం వంటి విషయాలపైన ఆరోపణలురావటంతో పాటు ఫిర్యాదు వెల్లటంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నీటిపారుదల శాఖ అధికారులు ఈనెల 26నుండి 31వ తేదివరకు తాత్కాలికంగా అనుమతులను రద్దు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



**మట్టితరలింపులో నిబంధనలను పట్టించుకోవటం లేదు**

**- డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్**



మంథని మండలం బిట్టుపల్లి పెద్దచెరువు నుండి మట్టి తరలింపు విషయంలో అనుమతులు తీసుకున్న బ్రిక్స్ సంస్థలు పూర్తిగా నిబంధనలను గాలికి వదిలేశారని ఇష్టారీతిలో మట్టితవ్వరాలు ప్రారంభించి అవినీతికి తెరలేపారని డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ ఆరోపించారు. 80వేల టన్నుల మట్టి తీయటానికి ధరఖాస్తు చేసుకుని కేవలం 10వేల టన్నుల మట్టికి సీనరేజ్ కట్టారని దీనివెనుక అవినీతి దాగి ఉందన్నారు. బిట్టుపల్లి చెరువునుండి మట్టి తరలింపులో భారీ వాహానాలను ఉపయోగిస్తుండటంతో ఏలాంటి రక్షణ చర్యలు తీసుకోవటం లేదని మట్టి తరలింపు సంస్థలు స్థానిక గ్రామాభివృద్ధి కమిటీలతో పాటు పలువురిని మేనేజ్ చేసుకుని నిబందనలకు విరుద్ధంగా మట్టితరలింపు చేస్తున్నారని ఆయన అన్నారు. అధికారులు పూర్తి నిబంధనల మేరకు మట్టి తరలింపుకు అనుమతులు ఇవ్వాలని ఆయన ఉన్నతాధికారులను కోరారు.

# రాజన్న క్షేత్రాన్ని దర్శించిన భద్రాచల ఆలయ ఈవో



**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఈవో ఎల్.రమాదేవి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడె మొక్కు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామివారి కల్యాణ మండపంలో వేదోక్త ఆశీర్వచనం అందించారు. ఆలయ ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్ లడ్డూ ప్రసాదం అందించారు. అనంతరం వేములవాడ రాజన్న ఆలయ ఈవో రామకృష్ణకు భద్రాచల శ్రీ రామచంద్ర స్వామి వారి ప్రసాదాన్ని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఈవో ఎల్.రమాదేవి అందజేశారు. వారి వెంట ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఆలయ పర్యవేక్షకులు అలీ శంకర్, వరి నరయ్య, ఆలయ ఇన్‌స్పెక్టర్ సంకపల్లి పవన్, సిసి ఎడ్ల శివ సాయి తదితరులున్నారు.

# రాజన్న హుండీ ఆదాయం రూ.కోటి 53లక్షలు



**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ 28వ రోజుల హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. ఆలయ ఓపెన్ స్లాబ్‌పై జరిపిన ఈ హుండీ లెక్కింపులో ఆలయ ఉద్యోగులతోపాటు శ్రీ భ్రమరాంబిక సేవా సమితి వారు పాల్గొన్నారు. కాగా, 28 రోజుల హుండీ ఆదాయం రూ.కోటి 53లక్షల 48వేల 267 రూపాయలు రాగా, బంగారం 157 గ్రాముల 300 మిల్లీగ్రాములు, వెండి 12 కిలోల 500 గ్రాములు వచ్చిందని ఆలయ ఈవో రామకృష్ణ తెలిపారు.

# వేములవాడలో రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ను ఏర్పాటు చేయాలి

**- ప్రతి రోజూ కరీంనగర్-తిరుపతి రైలు సర్వీసు నడపాలి**

**- ఎస్‌సిఆర్ అధికారులను కోరిన డిసిసి ఉపాధ్యక్షుడు సంగ స్వామి**

**వేములవాడ, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారు నెలకొని ఉన్న వేములవాడకు నిత్యం లక్షలాది మంది భక్తులు వస్తుంటారని, వీరితోపాటు వేములవాడ ప్రాంతం నుంచి నిత్యం వేలాది మంది భక్తులు వారణాసి, తిరుపతి, షిర్డీ వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్తుంటారని, వీరికి తోడు వేలాది సంఖ్యలో ప్రయాణికులు నిత్యం ముంబాయి, భీవండి, సూరత్, ఢిల్లీ వంట నగరాలకు ప్రయాణాలు కొనసాగిస్తుంటారని, ఈ క్రమంలో ప్రయాణికుల సౌకర్యార్థం కరీంనగర్‌లో మాదిరిగా వేములవాడలో రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులను రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు సంగ స్వామి యాదవ్ కోరారు. వేములవాడ పర్యటనకు వచ్చిన ఎస్‌సిఆర్ డివిజనల్‌మేనేజర్ (కమర్షియల్) బన్వ రాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. వేములవాడ నుంచి సుదూర ప్రాంతాలకు వెళ్లే భక్తులు, రైల్వే ప్రయాణికులు రిజర్వేషన్ సదుపాయం అందుబాటులో లేక సమయానికి టిక్కెట్లు దొరకక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొన్ని సందర్భాల్లో ప్రయాణాలను సైతం వాయిదా వేసుకోవాల్సిన పరిస్థితి ఉందని, వేములవాడ రిజర్వేషన్ సదుపాయం కల్పిస్తే ఇక్కడి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే కరీంనగర్ ఉమ్మడి జిల్లాతోపాటు పరిసర ప్రాంతాల నుంచి నిత్యం వేలాది సంఖ్యలో వెంకన్న భక్తులు తిరుమల తిరుపతికి వెళ్తుంటారని, ఈ నేపథ్యంలో కరీంనగర్ నుంచి వారానికి రెండు సార్లు మాత్రమే రైల్వే సర్వీస్ అందుబాటులో ఉందని, దీంతో బెర్త్‌లు దొరక్క భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రతి రోజూ తిరుపతికి రైల్వే సర్వీస్ నడిచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి డివిజనల్ మేనేజర్ సానుకూలంగా స్పందించారని స్వామియాదవ్ తెలిపారు.

# తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే

**- ఆర్డీవో ఎన్. శ్రీనివాస్**

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని, వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని మెట్‌పల్లి ఆర్డీవో ఎన్. శ్రీనివాస్ పేర్కొన్నారు. మెట్‌పల్లి ఆర్డీవో కార్యాలయంలో గురువారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన సీనియర్ సిటిజన్స్ వయోధికుల రక్షణ చట్టం అవగాహన పుస్తకాలను మెట్‌పల్లి ఆర్డీవో ఎన్. శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం వయోధికుల చట్టం కింద తల్లిదండ్రులు చేసిన కేసులను విచారించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ తల్లిదండ్రులైన వయో వృద్ధులను పోషించక నిరాదరిస్తున్న, వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చన్నారు. వేధింపులకు గురి చేసిన వారికి వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం మూడు నెలల వరకు జైలు శిక్ష, జరిమాన విధించే వీలుందన్నారు. జిల్లాలో వయోధికుల రక్షణ, నిరాధరణ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్‌ను, మెట్‌పల్లి డివిజన్ పరిధిలో సేవలను అందిస్తున్న సీనియర్ సిటిజన్స్ డివిజన్ అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సొదాల కమలాకర్‌లను ఆర్డీవో అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సొదాల కమలాకర్, జిల్లా డివిజన్, మండలాల, గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**చందుర్తి, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. చందుర్తి పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణపై లోతుగా పరిశీలించారు. విధుల్లో భాగంగా పోలీసులు మెయింటేన్ చేసే రిసెప్షన్, జిడి ఎంట్రీ తదితర రికార్డును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మారుతున్న నేరాల నమూనాకు అనుగుణంగా గస్తీ, పెట్రోలింగ్‌లను పెంచాలని అన్నారు. పోలీస్ స్టేషన్లలో క్రైమ్ పాట్రన్స్, పంక్షనల్ వర్టికల్స్ పని తీరు పరిశీలించారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. పోలీసు స్టేషన్ పరిధిలో రోజూ ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రోకార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని ప్రాపర్‌గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సమస్య పరిష్కరించాలని అన్నారు. బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం, 24ఇన్‌టూ7 గస్తీ నిర్వహించాలని, సిబ్బంది తమకు



కేటాయించిన గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందరి దగ్గర ఉండాలని, గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పైఅధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరు కృషి చేయాలని, సిబ్బంది, అధికారులు అందరు విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతి భద్రతలు అదుపులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

# విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా పనులు నిర్వహించాలి





**- పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయాలి - కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు పది కాలాల పాటు మన్నికగా ఉండేలా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. దీంతోపాటు నాణ్యవంతంగా పనులు నిర్వహించాలని పేర్కొన్నారు. గురువారం కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అల్గునూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కాకతీయ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంత వ్యయంతో పనులు చేపట్టారు.. ఏమేమి పనులు పూర్తి చేశారు.. ఇంకా ఏమి పనులు మిగిలి ఉన్నాయి.. ఎప్పుడు పూర్తి చేస్తారు.. అని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల నిర్వహణపై పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా పనులు చేపట్టాలని సూచించారు. దీంతోపాటు పనులు నాణ్యతవంతంగా ఉండేలా చూసుకోవాలని, సరిగా పనులు చెయ్యకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలల్లో పాత ఫర్నిచర్, పాత పుస్తకాల లిస్టు తయారు చేయాలని డీఈఓను ఆదేశించారు. వాటిని స్థానికంగానే విక్రయించాలని, వచ్చే డబ్బులతో విద్యార్థులకు మంచి పోషకాహారంతో భోజనం అందించాలని సూచించారు. పనికి వచ్చే ఫర్నిచర్‌ను మాత్రం మరమ్మత్తు చేయించి ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో అభివృద్ధి పనులన్నీ జూన్ 4వ తేదీలోగా పూర్తి కావాలని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎంబీ రికార్డులు సైతం ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని పేర్కొన్నారు. పనుల్లో ఎక్కడ జాగుచేయవద్దని, సత్వరమే పూర్తయ్యేలా చూడాలని సూచించారు. ఇందుకోసం స్పెషల్ ఆఫీసర్లు సైతం పనులను పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు. తాగునీటి వసతి విద్యుత్ సరఫరా ఫ్యాన్లు, లైట్లు టాయిలెట్స్ నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి పనులు చేపట్టాలని పేర్కొన్నారు. ఆయా పాఠశాలల్లో చేపట్టిన పనులన్నింటినీ జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ జనార్దన్ రావు, స్పెషల్ ఆఫీసర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, తిమ్మాపూర్ తహసీల్దార్ కనకయ్య, ఈడబ్ల్యూ ఐడీసీ డీఈ నాగేశ్వర చారి, కాకతీయ కాలనీ పాఠశాల హెచ్ఎం షహనాజ్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన యూనివర్సిటీపై దుష్ప్రచారం చేయకండి

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** శాతవాహన యూనివర్సిటీ ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మల్లేష్ సంకసాల అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఆల్ యూనివర్సిటీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, సెక్రెటరీలు దేవేందర్, జ్ఞానేశ్వర్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి ఆధారం లేకుండా విశ్వవిద్యాలయంలో సెల్ప్ హెల్ప్ గ్రూప్‌లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది కొరకు ప్రభుత్వం నుండి జీవో తీసుకువచ్చి మమ్మల్ని అవుట్ సోర్సింగ్ విధానంలో చేర్చారని చెప్పారు. ఈ సంవత్సరం కూడా ఆ జీఓను పునరుద్ధరించే ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో కొంతమంది వ్యతిరేక శక్తులు అడ్డుకొనే ప్రయత్నాలు చేస్తున్నట్లు మా యూనియన్ దృష్టికి వచ్చిందన్నారు. వాస్తవాలను శాతవాహన విశ్వవిద్యాలయ అధికారుల నుండి తెలుసుకున్న తర్వతనే నిర్దిష్టమైన వార్తలు ప్రాయవలసినదిగా పత్రిక ప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నమన్నారు. అలాగే బోధనేతర సిబ్బంది సంక్షేమానికి కృషి చేసిన మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మల్లేష్ సంకసాలకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని మరోసారి యూనియన్ పక్షాన స్పష్టం చేస్తున్నామని తెలియజేశారు.. యూనవర్సిటీపై ఎటువంటి దుష్ప్రచారం చేయకండి అని యూనియన్ తరపున వారు విజ్ఞప్తి చేశారు.... గత కొన్ని రోజులుగా కొన్ని పత్రికల్లో, మీడియాలో శాతవాహన యూనివర్సిటీ మీద, అందులో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బందిపై వస్తున్న సత్య దూరమైన కథనాలు మమ్మల్ని తీవ్రంగా కలిచి వేస్తున్నాయని తెలిపారు.. శాతవాహన యూనివర్సిటీపై కొంతమంది పనిగట్టుకొని వారి స్వార్థ ప్రయోజనాల కోసం బురద జల్లే కార్యక్రమాన్ని పనిగా పెట్టుకున్నట్లు మా దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు... ఆ అసత్య ప్రచారాలు చేస్తున్న క్రమంలో కొంతమంది మీడియా మిత్రులు కూడా వత్తాసు పలకవడం మాకు చాలా బాధగా ఉందన్నారు. ఏదో ఒక న్యూసెన్స్ క్రియేట్ చేస్తూ, నిత్యం పేపర్, మీడియాలో ఉండాలనే ఉద్దేశ్యంతోనే ఈ విధమైన పనులు చేస్తున్న వ్యక్తి ఎవరో మీడియా మిత్రులకు తెలియంది కాదన్నారు. యూనివర్సిటీ పేరు, ప్రతిష్టలు, అభాసు పాలు చేస్తున్న కొంతమంది వ్యక్తులు గురించి ఆలోచించి, వాస్తవాలు ప్రచురించాలని కోరారు.. యూనివర్సిటీలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా మంచి వాతావరణంలో పనిచేస్తున్నామని తెలిపారు.. పూర్తి పారదర్శకంగా పరిపాలన కొనసాగుతోందన్నారు.. ఏ విషయంలో అవినీతికి ఆస్కారం లేకుండా యుజిసి, ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే పూర్తి పారదర్శకంగా కార్యకలాపాలు యూనివర్సిటీలో కొనసాగుతున్నాయన్నారు.. అందుకు నిదర్శనం యూనివర్సిటీ ఉద్యోగులు, సిబ్బంది ఎవరు కూడా ఎప్పుడూ రోడ్డు ఎక్కి నిరసనలు చేపట్టకపోవడం ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చన్నారు.. సత్య దూరమైన కథనాలు, వార్తలను పూర్తిగా మా యూనియన్ తరపున ఖండిస్తున్నామని ఆ ప్రకటనలో వెల్లడించారు.

# ఆవిర్భావ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం

**- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** పదేళ్ల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావ వేడుకలను మూడు రోజుల పాటు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు అన్నారు. కరీంనగర్‌లోని భగత్ నగర్‌లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మేయర్ సునీల్ రావు, మాజీ ఎమ్మెల్యేలు ఒడితల సతీష్ కుమార్, సుంకె రవిశంకర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవి రామకృష్ణ రావు మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లా నుంచి వెయ్యి మంది బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో హైదరాబాద్‌కు జూన్ 1న సాయంత్రం 5:30 గంటలకు గన్ పార్క్ వద్దకు వెళ్లి అక్కడి నుంచి సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న అమరవీరుల స్తూపం వరకు ర్యాలీగా వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. జూన్ 2న హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ జెండాతో పాటు గులాబీ జెండాను ఎగురవేసే కార్యక్రమంలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. జూన్ 3న కరీంనగర్ తీగలగుట్టపల్లిలోని కేసీఆర్ భవన్ ఆవరణలో జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేయడం జరుగుతుందని, అనంతరం వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతుందని పేర్కొన్నారు.

## పారమిత పాఠశాలలో ప్రముఖ విద్యావేత్తలచే ఉపాధ్యాయ శిక్షణ తరగతులు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ పద్మనగర్‌లోని పారమిత విద్యాసంస్థలలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఉపాధ్యాయ వేసవి శిక్షణాతరగతులలో భాగంగా 2024-25 విద్యాసంవత్సరంను పురస్కరించుకొని అనుభవజ్ఞులైన విద్యావేత్తలచే వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని పారమిత పాఠశాల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథులుగా ప్రముఖ విద్యావేత్తలు ప్రొఫెసర్ డాక్టర్ హరీష్ చౌదరి, ప్రొఫెసర్ డాక్టర్ రాజారాం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ.. విద్యావేత్తలు, డాక్టర్ హరీష్ చౌదరి, డాక్టర్ రాజారాం ఇచ్చిన శిక్షణ విద్యార్థులకు అత్యున్నతమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులకు మార్గ నిర్దేశం చేస్తుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. పారమిత పాఠశాలల డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఒకే రకం కంపెనీ పత్తి విత్తనాల కోసం ఆరాట పడవద్దు

**- రైతులు అధిక దిగుబడులు సాధించేలా ప్రోత్సహించాలి**
**- వ్యవసాయ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలి**
**- కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్,ప్రభాతవార్త:** రైతులు ఒకే రకం కంపెనీ పత్తి విత్తనాలను తరచూ వాడకుండా, వివిధ రకాల కంపెనీల విత్తనాలను వాడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. పంటల సాగులో యాజమాన్య పద్ధతులు అవలంబించడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో పత్తి విత్తనాలు, పచ్చి రొట్ట ఎరువుల సరఫరాపై జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తనాల సరఫరాను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 48వేల ఎకరాల్లో రైతులు పత్తి పంటను సాగు చావు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఇందుకు లక్ష ఇరవై వేల పత్తి ప్యాకెట్లు అవసరమవుతాయని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యగా లక్ష 30వేల పత్తి విత్తనాల ప్యాకెట్లను రైతులకు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. భూసారాన్ని పెంచేందుకు పచ్చిరొట్ట ఎరువు ఎంత దోహదపడుతుందని తెలిపారు. గత సీజన్‌లో 10 వేల ఎకరాలకు సరిపడా పచ్చి రొట్ట విత్తనాలను పంపిణీ చేశామని చెప్పారు. ఈ సీజన్‌లో 11250 ఎకరాలకు సరిపడా పచ్చి రొట్ట విత్తనాలను అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. విత్తనాలు విక్రయించే షాపుల్లో వ్యవసాయ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తనిఖీల సందర్భంగా రెవెన్యూ అధికారుల సహకారం తీసుకోవాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్లను పరిశీలించాలని, విత్తనాలు కృత్రిమ కొరత సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఏదైనా అవసరం ఉంటే విచారణ జరపాలని సూచించారు. తనిఖీలు చేసే సమయంలో వీడియోలు తీసి వాటిని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారమయ్యేలా వ్యవసాయ అధికారులు చూడాలని పేర్కొన్నారు. జిల్లాలో పత్తి విత్తనాల కోసం రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పంటల సాగులో రైతులకు నిరంతరం వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. రైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థిక అభివృద్ధి చెందేలా నిరంతరం ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బత్తిని శ్రీనివాస్, కరీంనగర్, చొప్పదండి, హుజురాబాద్ ఏడీఏలు రణధీర్ రెడ్డి, రామారావు, సునీత, జిల్లాలోని వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ గెలుపుకై పాదయాత్ర చేపట్టిన బీజేపీ నేతలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ భారీ మెజారిటీతో మళ్ళీ ఎంపీగా గెలవాలని కోరుతూ గురువారం సాయంత్రం కరీంనగర్‌కు చెందిన బీజేపీ నేతలు తోట అనిల్, శ్రీరాముల శ్రీకాంత్ ఆధ్వర్యంలో 25 మంది కార్యకర్తలు కరీంనగర్ మారుతీనగర్ చౌరస్తా నుండి కొండగట్టు వరకు పాదయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశానికి మోదీ, కరీంనగర్‌కు బండి సంజయ్ సేవలు ఎంతో అవసరం అన్నారు. రెండోసారి ఎంపీగా బండి సంజయ్ కుమార్ భారీ మెజారిటీతో గెలవాలని కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధికి పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ మారుతి చౌరస్తా నుండి ప్రారంభమైన యాత్ర కొండగట్టు వరకు సాగుతుందని, దేవాలయంలో అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.



# అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులన్ని జూన్ 5 లోపు పూర్తి చేయాలి

కమలాపూర్, ప్రభాత వార్త:





మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు కమలాపూర్ మండలంలోని గోపాల్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా నడుస్తున్న పాఠశాల అభివృద్ధి పనులను ఎంపిడివో బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ అమ్మ ఆదర్శ పాఠశాల పనులన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా ఎంపిడివో బాబు వివోలకు సూచించారు. అదే విధంగా ప్రతి పాఠశాలలోను పంచాయతీ కార్యదర్శులు వివోల సహకారంతో పాఠశాల భవనం పై పడుతున్న వర్షపు నీటిని ఇంకించే ప్రక్రియలో భాగంగా ప్రతి పాఠశాలలో ఉపాధీ హామీ నిధుల కింద రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ను నిర్మించాల్సిందిగా సూచించారు. ఈ పనులన్నింటిని జూన్ 5వ తేది లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.

# చిరంజీవి అభిమాని కుటుంబాన్ని ఆదుకున్న బిఎస్ఎస్ఎఫ్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్

కమలాపూర్, ప్రభాత వార్త:



హన్మకొండ కమలాపూర్ మండలంకు చెందిన చిరంజీవి అభిమాని కిరణ్ కుమార్ గత సంవత్సరం 2023 లో అనారోగ్యంతో బాధపడుతూ పరమపదించారు. అతనికి ఇద్దరు కూతుళ్ళు నిరుపేద కుటుంబం అయినా కిరణ్ కుమార్ కూతుళ్ళను పదవ తరగతి వరకు విద్యాభ్యాసముకై మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితో వారి చదువులకు అయ్యే ఖర్చులకు అండగా ఉంటానని బిఎస్ఎస్ఎఫ్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ ముందుకు వచ్చి వారికి 2023వ సంవత్సరంలో ఆర్థిక సాయం అందించారు. అదే విధంగా ఈ సంవత్సరం కూడా వారి ఖర్చుల నిమిత్తం 20000 రూపాయల చెక్కు ద్వారా వారి కుటుంబ సభ్యులకు గురువారం రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షులు వేల్పుల వెంకటేష్ ద్వారా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వారి కుటుంబ సభ్యులు తరపున తెలంగాణ చిరంజీవి యువత పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి పర్లపల్లి రమేష్, గట్టు నారాయణ గౌడ్, బండవరపు సుమన్, కోటసిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

పాలకుర్తి, ప్రభాత వార్త:



పాలకుర్తి మండలంలో గురువారం రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్మదిన వేడుకలను నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ఎంపిపిగా నూతనంగా ఎన్నికైనా గంగాధర రమేష్ తో పాటు తన ఇతర అనుచరులు తో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. బసంత్ నగర్ టోల్‌గేట్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేదలకు నిత్యవసర వస్తువులను అందజేశారు. అలాగే ఉపాధీ హామీ కూలీలతో కలిసి కేక్ కట్ చేశారు. అంతకుముందు సూర సమ్మయ్య తన అనుచర గణంతో బసంత్ నగర్ బాలాజీ మందిర్ తో శ్రీధర్ బాబు దీర్ఘాయుష్షును ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాల్వ అంజయ్య సూర సంతోష్ హాజరయ్యారు. మరో కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అరకాల సతీష్ తబిత అనాథ పిల్లల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా అనాథ పిల్లలకు అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందని అరకాల సంతోష్ పేర్కొన్నారు. శ్రీధర్ బాబు ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని మండల ప్రధాన కార్యదర్శి సతీష్ అభిప్రాయపడ్డారు. ఇక మరో కార్యక్రమంలో బసంత్ నగర్ సిమెంట్ కంపెనీ గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కర శ్రీనివాస్ తో కలిసి ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అంతకు ముందు కన్నాల సింగిల్ విండో కార్యాలయంలో కేక్ కట్ చేసి శ్రీధర్ బాబు వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాడి మహేష్, పరిషవేణి శ్రీనివాస్, పోతుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పౌర హక్కుల దినోత్సవం

ఓదెల, ప్రభాత వార్త:

జాతీయ పౌర హక్కుల దినోత్సవంను పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో దళిత కాలనీలో జాతీయ పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బి. యాకన్న మాట్లాడుతూ.... జాతి, కులం, మతం గాని వివక్షత లేకుండా అందరూ సమానులే అనే ఆలోచన అందరికి కలగాలని, అలాగే దళితులను ఎవరైనా కించపరిచినట్లైనా వారి హక్కులను కాలరాస్తున్న అటువంటి సమస్యలు మా దృష్టికి తీసుకురావాలని, వారి పైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జి. తిరుపతి, ఎంపిటిసి తిప్పారపు శారద సంపత్, గిర్దావర్ నర్సింగం, ఏఎస్ఐ సుధాకర్, కానిస్టేబుల్ శ్రావణ్, పంచాయతీ కార్యదర్శి, దళిత నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



# యూనిఫాం స్టిచ్చింగ్ సెంటర్లను సందర్శించిన డిఆర్‌డివో నాగ పద్మజ

కమలాపూర్, ప్రభాత వార్త:



హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామంలో గురువారం హన్మకొండ డిఆర్‌డివో నాగ పద్మజ మహిళా సంఘాల ఆధ్వర్యంలో పనిచేస్తున్న యూనిఫాం స్టిచ్చింగ్ సెంటర్లను సందర్శించారు. విద్యార్థులకు యూనిఫాం తయారు చేయు పద్ధతిని పరిశీలించి అభినందించారు. మహిళలకు ప్రభుత్వ సహకారంతో మంచి ఉపాధీ దొరుకుతుందని అన్నారు. కమలాపూర్ ఎంపిడివో గుండె బాబు, ఏపిఎం నారాయణ, మండల సమైక్య అధ్యక్షురాలు సుజాత, వివోఏ లు, సిసి లు, ఉపాధీ హామీ సిబ్బంది, మహిళా సంఘాల నాయకురాలు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

# ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరాం శ్యాం అన్నారు. జమ్మికుంట పట్టణంలోని జడ్పిటిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జడ్పిటిసి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా కాంగ్రెస్ పాలన ప్రజలకు ఎంతగానో మేలు చేసిందని భావించిన తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి పాలన మొండి చేయి చూపిందని అన్నారు. 6 నెలలు అయినా ఒక్కహామీని నేరవేర్చాలేదని అన్నారు. కేవలం మహిళలకు ఉచిత బస్ ప్రయాణం తప్ప మరి ఏది కూడా కార్యాచరణ దాల్చలేదని వారు గుర్తు చేశారు. తెలంగాణ అధికార ముద్ర పై ఇన్నాళ్ళు ఎవరు అభ్యంతరం చేయలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని రాజముద్రలో మార్పులు చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. ప్రస్తుతం వానకాలం సీజన్ రాబోతున్న సందర్భంలో విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని వారు గుర్తు చేశారు.

# మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా అన్నదానం



జమ్మికుంట, ప్రభాత వార్త:

ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పుట్టినరోజు సందర్భంగా శివాలయంలో పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో గల స్పందన అనాథ ఆశ్రమంలో అనాథ పిల్లల మధ్య మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. మంత్రి శ్రీధర్ బాబు రాబోయే రోజుల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని, వారికి ఆయురారోగ్యాలు దేవుడు ఇవ్వాలని శివాలయంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, దేశిని కోటేశ్వర్, రాచపల్లి రమేష్, మొలుగూరి పద్మావతి, కౌన్సిలర్ వీరన్న గౌడ్, దొగ్గల భాస్కర్, తిరుపతి, శ్రీనివాస్, గుల్లి జపాన్, మొలుగూరి సతీష్, చాంద్ పాషా, పోతిరెడ్డి మల్లయ్య, మాధవ రావు, శ్రీనివాస్, రాచపల్లి శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త
పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## ఘనంగా మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

కాంగ్రెస్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి వికలాంగుల అనాథ ఆశ్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు జన్మదినం సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పూదరి సర్వేష్, మంథని మండల యూత్ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, అనంతరం అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు కొయ్యల దేవేందర్, పోగుల శంకర్, కన్నూరి రవి, రాయినేని కుమార్ ఆధ్వర్యంలో అనాథ ఆశ్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి, అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి జిల్లాకు బిఆర్.అంబేద్కర్ లేదా జి.వెంకటస్వామి పెద్దపల్లి జిల్లాగా పేరు పెట్టాలి

### సిఎంకు పోస్ట్ కార్డు ఉద్యమం - ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం



గోదావరిఖని, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లాకు భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్.అంబేద్కర్ పెద్దపల్లి జిల్లాగా లేదా మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ వెంకటస్వామి (కాకా) పెద్దపల్లి జిల్లాగా పేరు పెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు విజ్ఞప్తి చేశారు. దీని కోసం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్టు కార్డు ఉద్యమం చేపడుతామని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు వెల్లడించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని తెలంగాణ అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ భవన్‌లో జరిగిన సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ మాట్లాడారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా పెద్దపల్లి జిల్లాకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పెద్దపల్లి జిల్లాగా లేదా, మాజీ కేంద్ర మంత్రి వెంకటస్వామి పెద్దపల్లి జిల్లాగా నామకరణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రధానంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్య, తరుణ్ పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత, అన్నయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాష్ రావు, ధన్నాయక్ దామోదర్ రావు, చిలుక సతీష్, శ్రీగిరి శ్రీనివాస్, కుమార్ కిషోర్, రాజయ్య, రఫీక్, రాజు, మోబిన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్, 49వ డివిజన్ కార్పొరేటర్ సనా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలను స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్, ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, 49వ డివిజన్ అధ్యక్షులు రియాజుద్దీన్, మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, రవి కుమార్, కార్పొరేటర్లు ముస్తాఫా, పెద్దెల్లి తేజస్వి ప్రకాష్, బాలరాజ్‌కుమార్, బొమ్మక రాజేష్, యుగేంధర్, గట్ల రమేష్, సింహాచలం, పంజా శ్రీనివాస్, కుటం సతీష్, నజీముద్దీన్, చుక్కల శ్రీనివాస్, కాంపల్లి సతీష్, భరత్ గౌడ్, గద్దం శేఖర్, గౌస్ బాబా, ఇంతియాజ్, అత్తార్ పాషా, సర్వర్, ముబీన్, బండి రాము, రషీద్, పప్పి, భరత్ గౌడ్, దూళికట్ట సతీష్, యాకుబ్, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, షేక్ సోహెల్, షామిద్, ఫహీద్, అజ్జు, ఉజాయిర్, శ్యాం, ఆరిఫ్, తాజ్ తదితరులున్నారు.



## కొండగట్టుకు పాదయాత్రగా వెళ్లిన హనుమాన్ దీక్షాపరులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

భక్తాంజనేయ స్వామి ఆలయంలోని హనుమాన్ దీక్షస్వాములు బుధవారం సాయంత్రం పాదయాత్రగా కొండగట్టుకు బయలుదేరారు. మాలాధారణ స్వాములు మండల, అర్ధ మండల దీక్షలు చేపట్టారు. జూన్ 1న హనుమాన్ జయంతికికి కొండగట్టుకు చేరుకొని, తాము తీసుకున్న దీక్ష సంపూర్ణం చేసుకొని, విరమాలలు చేసుకుంటారు. పాదయాత్రకు బయలు దేరిన హనుమాన్ దీక్ష స్వాములు యాదనవేన పర్వతాలు, పెగడకుమారస్వామి, గడ్డి కుమార్, శ్యాం, శివ, కల్యాణ్, వెంకటస్వామి, అనిల్, మల్లయ్య, రాజు, రవి, స్వామి, తులసి, ప్రశాంత్, సుదర్శన్, రాజేష్, సంతోష్ తదితరులున్నారు.



## ఘనంగా రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్



గోదావరిఖని, ప్రభాతవార్త.

కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలను గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొని కేక్ కట్ చేసి, వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యే, జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయడానికి నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. మునుముందు మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలు కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్‌గా ఉన్న వారుపేద, మధ్య తరగతి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనునిత్యం కృషి చేస్తున్నారని అన్నారు. గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, కొలిపాకసుజాత మల్లయ్య, ముస్తాఫా, పెద్దెల్లి ప్రకాష్, పొన్నం లక్ష్మణ్ గౌడ్, సుతారి లక్ష్మణ్‌బాబు, బొమ్మక రాజేష్, కళ్యాణి సింహాచలం, తాళ్ళపల్లి యుగేందర్, తిరుపతి, కొటం సతీష్, గట్ల రమేష్, ఎండి.యాకుబ్, చుక్కల శ్రీనివాస్, పాతపల్లి రవి, ఆదేపు రవి, దశరథం, నాగరాజు, నజీముద్దీన్, సోలు భాస్కర్, బొంతల లచ్చన్న, దీటి బాలరాజు, సన్నీ, ఫజల్, బుచ్చిరెడ్డి, రంజిత్, నాగభూషణం, శివ, శనిగరపు అనిల్, దీపక్, అల్లి శంకర్, అనుమ సత్యనారాయణతోపాటు తదితరులున్నారు.

## జనహృదయ నేత మంత్రి శ్రీధర్‌బాబు

### ఘనంగా మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

### ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

జనహృదయ నేత రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక భవానీగార్డెన్స్‌లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ జిపిఎ సాధించిన విద్యార్థులకు సన్మానం చేశారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, కార్పొరేటర్ బదావత్ శంకర్ నాయక్, మైనారిటీసెల్ జిల్లా అధ్యక్షులు ఎస్‌కె.అక్బర్ అలీ, కొండగట్టు దేవస్థానం మాజీ డైరెక్టర్ జక్కుల దామోదర్ రావు, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున్, ఐఎన్‌టియుసి నాయకులు దశరథం గౌడ్ మాట్లాడారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మంత్రి శ్రీధర్‌బాబు అని, మంత్రి శ్రీధర్‌బాబు ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం కొండగట్టు దేవస్థానం మాజీ డైరెక్టర్ జక్కుల దామోదర్ రావు ఆధ్వర్యంలో స్థానిక వీర్లపల్లిలోని ఈశ్వర కృప వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. పండ్లు పంపిణీ చేశారు. 17వ డివిజన్‌లో కిషన్ నాయక్, అనుమ రాములు ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేశవులు, యాదగిరి తిరుపతి, దేవనపల్లి చక్రపాణి, హరిహరణ్, మెతుకు అవినాష్, సారయ్య నాయక్, సాగర్, కుమార్, ఇరికి మహేష్, అజయ్, రాకేష్, సునీత, సాంబయ్య, ఇరికి రాజేశ్వరీ, స్వర్ణలత, కళావతి తదితరులున్నారు.



# అసంఘటితంగా కార్మికులకు కనీస వేతనం అందించాలి

**-సీఐటీయు జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి**

**-ఘనంగా సీఐటీయు 54వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు**

*మానకొండూర్, ప్రభాతవార్త :*

సీఐటీయు 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం సదాశివపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయు జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గ హక్కులకై రాజీలేని పోరాటాలు నిర్వహించడానికి రివిజనిస్ట్ పోకడలకు వ్యతిరేకంగా ఐక్యతా పోరాటం నినాదంగా 1970లో సీఐటీయు ఆవిర్భవించిందన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు, సార్వత్రిక సమ్మెలు చేసిందన్నారు. జాతీయోధ్యమ కాలం నుండి కార్మికవర్గం పోరాడీ సాధించుకున్న అనేక చట్టాలను యజమానులకు అనుకూలంగా సవరణలు చేస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను మోడీ సర్కార్ తీసుకొచ్చిందని, దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం నిరంతరం పోరాడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోకొత్తగా అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ విధానాలకు భిన్నంగా ఏమీ లేదన్నారు. 15సంవత్సరాలుగా సవరణలకు నోచుకోని 73షెడ్యూల్ పరిశ్రమల వేతనాల సవరణకు డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఈప్రభుత్వం ఇచ్చింది. కానీ వేతనం ఏమాత్రం పెంచకుండా బేసిక్, డిఏ కలిపి ఎంత అవుతుందో అంతే ఇచ్చి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేస్తుందన్నారు. కష్టపడి పనిచేసే శ్రామికులకు ఇవ్వవలసిన దగ్గర సరైన వేతనాలు ఇవ్వకుండా, అందుకు కావలసిన జీవోలు సవరణ



చేయకుండా పేదలకు ఏదో సంక్షేమం చేస్తున్నట్లు పాలక పార్టీలు ఫోజులు పెడుతుంటాయి. ఆసంక్షేమ పథకాలు కూడా ఉపయోగపడేది పరోక్షంగా యజమానులకే అని అన్నారు. కార్మిక వర్గ ఐక్యత, పోరాటాల ద్వారానే అనేక సమస్యలు పరిష్కరించమని, విజయాలు సాధించామని రాబోయే కాలంలో కూడా కార్మిక వర్గం కులాలు, మతాలు, ప్రాంతాలకతీతంగా ఉధ్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ భద్రయ్య, చౌదరి సంపత్, గట్టు సతీష్, పోచయ్య, శ్రీనివాస్, ఎస్ రమేష్, వనం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## మూతపడ్డ బీసీ హాస్టల్‌ను పరిశీలించిన బీసీ వెల్ఫేర్ అధికారి

**మంత్రి ఆదేశాల మేరకు హాస్టల్ పరిశీలన**

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



గంభీరావుపేట మండల కేంద్రంలో మూతపడ్డ బీసీ హాస్టల్ పునరుద్ధరణను జిల్లా అసిస్టెంట్ వెల్ఫేర్ అధికారి సంపూర్ణ గురువారం పరిశీలించారు. మండల కేంద్రంలో మూతపడ్డ బీసీ హాస్టల్‌ను తిరిగి పునరుద్ధరించాలని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేయగా స్పందించిన మంత్రి బీసీ హాస్టల్‌ను ప్రారంభించేలా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు జిల్లా అసిస్టెంట్ వెల్ఫేర్ అధికారి హాస్టల్‌ను పరిశీలించారు. హాస్టల్ మూతపడడంతో దూర ప్రాంతాల నుండి విద్యను అభ్యసించడానికి ఇక్కడికి వస్తున విద్యార్థులు పలు ఇబ్బందులు పడుతున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసీ వెల్ఫేర్ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఏడు విద్యా సంవత్సరం ప్రారంభంలోపు బీసీ హాస్టల్‌కు తగిన మరమ్మత్తులు చేపి పున ప్రారంభించాలని అధికారికి ఈ సందర్భంగా వినతిపత్రం సమర్పించారు. హాస్టల్‌లో చేయవల్సిన మరమ్మత్తులు వసతి ఏర్పాట్లను వెల్ఫేర్ అధికారి క్షుణ్ణంగా పరిశీలించారు. వారి వెంట సింగిల్ విండో డైరెక్టర్ మల్యాల రాజువీర్, వాసం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్‌ట్యాపింగ్‌కు సంబంధం ఉన్న బిఆర్ఎస్ నేతలను అరెస్టు తప్పదు

**అసమర్థత నాయకుడు జివి.రామకృష్ణారావు**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్**



**మానకొండూర్, ప్రభాతవార్త :** ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధం ఉన్న బిఆర్ఎస్ నేతలను అరెస్టు చేయడం ఖాయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఓఫంక్షన్‌హాల్‌లో మండల అధ్యక్షుడు రవీంద్రచారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో తాళ్లపల్లి సంపత్‌గౌడ్ మాట్లాడుతూ జివి.రామకృష్ణారావు తన మేనమామ లక్ష్మీకాంతరావు పేరుతో రాజకీయ పబ్బం గడుపుతున్న నాయకుడని ఎద్దేవా చేశారు. సుడా చైర్మన్‌గా జివి.రామకృష్ణారావు తన స్వగ్రామమైన మానకొండూర్‌కు ఒక్క రూపాయి అభివృద్ధి చేయని అసమర్థ నాయకుడన్నారు. టీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అర్హులైన ఏ ఒక్కరికీ రేషన్‌కార్డు మంజూరు చేసిన దాఖలాలు లేవన్నారు. బిఆర్ఎస్ పాలనలో రైతులు అభివృద్ధి కోసం ఏనాడు పట్టించుకోలేదని ఆరోపించారు. భూకబ్జాలు, అవినీతి అక్రమ వ్యాపారాలు చేసిన చరిత్ర టీఆర్ఎస్ పార్టీదే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో 100రోజుల్లోనే నాలుగు హామీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ ప్రజల మనసు గెలిచిన మచ్చలేని నాయకుడని అలాంటి నేతపై జివి.రామకృష్ణారావు విమర్శించడం సిగ్గుచేటన్నారు. టీఆర్ఎస్ పనులుచేసిన అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే చిల్లర రాజకీయాలు టీఆర్ఎస్ పార్టీ నేతలు మానుకోకపోతే సహించే ప్రసక్తే లేదన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణు విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు రవీంద్రచారి, జిల్లా అధికార ప్రతినిధి తిరుపతి, జిల్లా కార్యదర్శి గసిగంటి సంపత్‌మాదిగ, రామిడి తిరుమల్‌రెడ్డి, మర్రి ఓదెలు, ఇర్ఫాన్, కొండ్ర సురేష్, కనకం అశోక్, వాల అంజిత్‌రావు, కొత్తకొండ శంకర్, జడల రమేష్, కనకం కుమార్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటి నిర్లక్ష్యం తోనే నిత్యం రోడ్డు ప్రమాదాలు


**- ఎంపిటిసి ఫోరం కన్వీనర్ సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి**



చొప్పదండి ప్రభాతవార్త: మున్సిపాలిటి అధికారుల నిర్లక్ష్యం తోనే చొప్పదండి పట్టణంలో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మున్సిపల్ అధికారులపై తక్షణమే చర్యలు చెపట్టాలని ఎంపిటిసిల ఫోరం కన్వీనర్ సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి అన్నారు. చొప్పదండి పట్టణంలో డివైడర్లప్రారంభం ఎలాంటి మార్కింగ్‌లు గాని, ప్రమాద సూచికలు గాని ఏర్పాటు చేయకపోవడంతో తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. డివైడర్ల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడానికి గల కారణాలు ఏమిటో మున్సిపల్ అధికారులు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డివైడర్‌ను డీకోట్టడంతో లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయని అన్నారు.ప్రారంభంలో డివైడర్ వద్ద మున్సిపల్ అదికారులు ఎలాంటి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయలేదని అన్నారు. ఏర్పాటు చేసి ఉంటే ఈ ప్రమాదం తప్పేదని అన్నారు. జిల్లా కలెక్టర్ చొరువ చూపి మున్సిపల్ అధికారులపై చర్యలు చెపట్టాలని అన్నారు.

## కొండగట్టు ఆలయంలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ సేవలు

*చొప్పదండి ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రశస్తి కలిగిన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో చొప్పదండికి చెందిన జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు వారి సేవలను అందించారు. ఈ మేరకు హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టు ఆలయ కమిటి నుండి జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులను సేవకు అహ్వానించగా 30 మందికి పైగా జ్ఞాన సరస్వతి సేవాధళ్ సభ్యులు వారి సేవలను రెండు రోజులపాటు అందించారు. సాంస్కృతిక సేవా కార్యక్రమాలను కూడా అందించారు. అలాగే హనుమాన్ భజన మండలి రుక్మాపూర్‌గ్రామంలోని వెంకటేశ్వర సేవా సమితి, కరీంనగర్ సాయి సేవా సమితి భజనమండలి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

*మానకొండూర్, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామానికి చెందిన గోపు ప్రశాంత్‌రెడ్డి అనే యువకుడిని ఇటీవల దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రశాంత్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన కొంరయ్య, చంద్రయ్య వివిధ కారణాలతో ఇటీవల మృతిచెందారు. మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి సంపత్‌గౌడ్, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, జిల్లా కార్యదర్శి గసిగంటి సంపత్, కనకం అశోక్, బుర్ర శ్రీకాంత్‌గౌడ్, కోండ్ర సురేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

## బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ

**చందుర్తి, ప్రభాతవార్త.**

యువత క్రీడల్లో రాణించాలని బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహ రావు అన్నారు. గురువారం చందుర్తి మండలంలోని మల్యాల గ్రామంలో జరిగిన క్రికెట్ ప్రీమియం లీగ్ సీజన్ 1 ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు క్రీడల్లో రాణించి, మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాలని అన్నారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా, క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పెంపొందుతుందని అన్నారు. అనంతరం గెలుపొందిన కోనరావుపేట జట్టుకు విన్నర్ ప్రైజ్ మనీగా 20వేల రూపాయలు షీల్డ్ అందజేశారు. రన్నరప్‌గా నిలిచి మల్యాల జట్టుకు 10వేల రూపాయల ప్రైజ్ మనీ అందజేశారు. ఈ సందర్భంగా గెలుపొందిన జట్టుకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, వైస్ ఎంపిపి అబ్రహం, ఎంపిటిసి రమేష్ రావు, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సీనియర్ నాయకులు వీర్లపల్లి రాజు, లక్ష్మీనారాయణ, రమేష్, శ్రీనివాస్, కమలాకర్, రవి, రామచంద్రంలు పాల్గొన్నారు.



# మంథని అభివృద్ధి ప్రదాత మంత్రి శ్రీధర్‌బాబు

## కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ
## ఘనంగా శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు



**ముత్తారం, ప్రభాతవార్త.**

మంథని నియోజక వర్గ అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు జన్మదినాన్ని పురస్క రించుకొని ముత్తారం మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్లకు పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు రాజకీయాల్లో ముందు చూపుకలిగిన గొప్ప నాయకుడని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం తపన పడే నాయకుడని అన్నారు. తండ్రి మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు ఆశయ సాధనే లక్ష్యంగా మంత్రి శ్రీధర్‌బాబు ముందుకు సాగుతున్నారని, రానున్న రోజుల్లో ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని, ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ, అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, నాయకులు బుచ్చం రావు, దాసరి చంద్రమౌళి గౌడ్, దాటి పాముల శంకర్, ఓదెలు యాదవ్ తదితరులున్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు జన్మదిన కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గాజనవేణ సదయ్య మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు మంథని నియోజకవర్గంతో పాటు పెద్దపల్లి జిల్లాలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశాడని తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలు మెచ్చే నాయకుడిగా ఉంటున్నాడని రాబోయే రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు అల్లం దేవేందర్, జిల్లా ప్రధానకార్యదర్శి పులి ఇంద్రకరణ్‌రెడ్డి, యువత అధ్యక్షులు సోన్నాయి, టెంకం శివరామకృష్ణ, బీసీ సెల్ అధ్యక్షులు సబ్బని రాయమల్లు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి రహీం ఖాన్, సింగిల్ విండో చైర్మన్ చదువు



రామచంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జిన్నా రామచంద్రరెడ్డి, మాజీ సర్పంచులు ఒరుగంటి కొమురయ్యాగౌడ్, తులా మనోహర్‌రావు, మాదాసు సతీష్, మాజీ ఎంపిటిసి బంగారు రమేష్, అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేడి అశోక్‌గౌడ్, గంగారం గ్రామశాఖ అధ్యక్షులు బద్రి, నాయకులు ఆశాడపు సురేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వయో వృద్ధులకు వైద్య పరీక్షలు

**జూలపల్లి, ప్రభాతవార్త :**

జూలపల్లి మండల కేంద్రంలో గురువారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్‌రెడ్డి ఎల్డర్లిక్లినిక్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వయోవృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది. బీపీ, మధుమేహం వ్యాధిగ్రస్థులకు తీసుకోవలసిన ఆహార నియమాలను వివరించడం జరిగింది. అనంతరం పీఎస్సి క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా కుమ్మరికుంట గ్రామం నుండి పిఎస్సి పెద్దపల్లి ఎంపిహెచ్‌లో ఈ నెల 8 వ తేదీలో డెలివరీ అయిన బాలింత గృహ సందర్శన చేస్తూ తల్లి, బిడ్డ యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా బేబీకి టీకాలు క్రమం తప్పకుండా వేయించడానికి సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారితో పాటు హెల్త్ సూప ర్వైజర్ వసంత, ఎంఎల్‌హెచ్‌సి సుస్మిత, ఏఎన్ఎం సరిత, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



# ఘనంగా దుద్దిల్ల శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

**జూలపల్లి, ప్రభాతవార్త :**

జూలపల్లి మండల కేంద్రంలో గురువారం రోజున మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీల ఫోరం మండల అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి ఫకీర్ మహ్మద్, రైతు సమన్వయ సంఘం మండల అధ్యక్షులు సిరికొండ కొమురయ్య, బీసీ సెల్ మాజీ మండల అధ్యక్షులు పెసర స్వామి, కందుకూరి అంజయ్య, కొంకటి భూషణ్, చిదురు శ్రీనివాస్, వేల్పుల లింగయ్యాయాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## యువత క్రీడలపై దృష్టి సారించాలి



**చందుర్తి, ప్రభాతవార్త.**

గ్రామీణ యువత క్రీడలపై దృష్టి సారించాలని చందుర్తి సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో సిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం స్థానికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరికొండ శ్రీనివాస్, ఎండి.అజీం, భాస్కర్, మోతే బాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినాన్ని ప్రభుత్వ సెలవుగా ప్రకటించాలి



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

జూన్ 2వ తేదీ తెలంగాణ ఆవిర్భావ దినాన్ని ప్రభుత్వ సెలవుగా ప్రకటించాలని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. సింగరేణి సంస్థ కార్మికుల, ప్రభుత్వ ఉద్యోగుల తరుపున రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిపారు. సెప్టెంబర్ 13 నుంచి తెలంగాణ రాష్ట్ర సాధనకు మద్ధతుగా 60వేల మంది సింగరేణి బొగ్గు గని కార్మికులతో సహా తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులు, రాష్ట్ర విద్యుత్ బోర్డు ఉద్యోగులు భారీ సంఖ్యలో సకల జనుల సమ్మెలో పాల్గొన్నారని, అంతేగాకుండా లక్షలాది మంది తెలంగాణవాసుల కలలను సాకారం చేయడంలో సోనియా గాంధీ నాయకత్వ నిబద్ధత చాలా కీలకమని అన్నారు. ఇంతటి చారిత్రాత్మక పోరాటాన్ని ఉద్యోగుల త్యాగాన్ని గుర్తించి జూన్ 2ను ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని కోరారు.

## గని అధికారులే పూర్తి బాధ్యత వహించాలి



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

సింగరేణి రామగుండం రీజియన్‌లోని 11వ గనిలో అర్ధరాత్రి రెండు గంటల సమయంలో ఎల్‌హెచ్‌డి ఆపరేటర్ ఇజ్జగిరి ప్రతాప్ పై నుంచి ఎల్‌హెచ్‌డి యంత్రం వెళ్లి మృతి చెందిన ఘటనకు అధికారులే పూర్తి బాధ్యత వహించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్) జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రక్షణ పరమైన చర్యలు తీసుకోకుండా కార్మికుని మృతికి కారణమైన అధికారులపై శాఖపరమైన చ్యలు తీసుకోవాలని, హత్యాయత్నం కేసు నమోదు చేయాలని, అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. మృతుని కుటుంబానికి కోటి రూపాయల పరిహారం చెల్లించాలని, కుటుంబంలో అర్హులైన ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# మంథనిలో ఘనంగా మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

## మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

## ఆసుపత్రిలో రక్తదాన దానం చేసిన నాయకులు

మంథని - ప్రభాతవార్త

మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు 55వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో స్థానిక పట్టణంలోని పలు ప్రాంతాల్లో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. మాతా శిశు ఆసుపత్రిలోని గర్భిణీలకు, బాలింతలకు పాలు,పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా బస్టాండ్ ప్రాంతంలో ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బారీ కేక్‌ను కాంగ్రెస్ నాయకులు కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధ:గా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన రక్తదాన శిభిరంలో పలువురు కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ మాట్లాడుతూ నీతికి నిజాయితీకి నిలువెత్తు సాక్ష్యం మంత్రి శ్రీధర్‌బాబు అని అన్నారు. అదేవిధంగా మంథని నియోజకవర్గం అభివృద్ధి ప్రధాతగా శ్రీధర్‌బాబు నిలిచిపోతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి, వైస్ చైర్మన్ సీపతి బానయ్య,మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, ఎంపిపి కొండ శంకర్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్‌కాచే, మంథని సత్యం, జనగామ నర్సింగరావు, నూకల బానయ్య, అజీంఖాన్, పోలు శివ, ఆర్ల నాగరాజు, పర్శవేన మోహన్‌యాదవ్, రావికంటి సతీష్, రాంరాజశేఖర్, మాజీ ఎంపిటిసిలు ఒడ్నాల ప్రవళ్లిక, నామని సుగుణ,మాజీ ఎంఎంసి చైర్మన్ శ్రీరంభట్ల సంతోషిణి, లైశెట్టి రజిత, మాదాసి పద్మ, ఆకుల కిరణ్, కూర కోటేష్, నాగుల రాజయ్య, మంథని సురేష్, ఆరెల్లి కిరణ్‌గౌడ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





# మంథని వార్త

# మల్లన్న సన్నిధిలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



ఓదెల, ప్రభాత వార్త:

పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, మంథని శాసన సభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ప్రత్యేక పూజలు చేసి భక్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీధర్ బాబు ఓదెల మల్లన్న ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయ రమణ రావు ల నాయకత్వంలో పెద్దపల్లి జిల్లాని అభివృద్ధి పథంలో మల్లన్న దీవెనలతో ముందు ఉంచాలని కోరుకున్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్ గా ఉండి ఉద్యమకారుల అంశాన్ని మేనిఫెస్టోలో చేర్చడంలో శ్రీధర్ బాబు పాత్ర కీలకం అని అన్నారు. జూన్ 2న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కష్టపడ్డ ఉద్యమకారులు అందర్ని సన్మానిస్తామని చెప్పిన సిఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారుల ఫోరం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఉద్యమకారుల చరిత్ర పై రూపొందించిన పుస్తకాన్ని జూన్ 2న ఆవిష్కరించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగం కొమురయ్య, పత్తి తిరుపతి రెడ్డి, గోలి మోహన్ కుమార్, సూత్రాల మల్లేష్, పత్తి కుమార్ రెడ్డి, కొమురయ్య, అలివేలు రవీందర్ రెడ్డి, తొట్ల కృష్ణ, ఒగ్గు కృష్ణ, గెల్లు శేఖర్, రమేష్, సత్యనారాయణ, గడ్డం బన్ని తదితరులు పాల్గొన్నారు.

# యువతకు మార్గదర్శం ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు

## ఎస్ఎస్ఎస్ యువసేన ఆధర్వంలో రక్తదాన శిభిరం

## యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సంతోష్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త

నేటి యువతకు మార్గదర్శకంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు నిలుస్తున్నాడని యూత్‌కాంగ్రెస్ రా ష్ట్ర సహాయకార్యదర్శి మాజీ సైనికుడు మామిడాల సంతోష్‌రెడ్డి అన్నారు. గురువారం మంత్రి శ్రీధర్‌బాబు 55వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రాజధానిలోని గాంధీభవన్‌లో ఎస్ఎస్ఎస్ యువసేన ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పలు కార్యక్రమాలు చేపట్టడంతో పాటు చిరంజీవి బ్లడ్‌బ్యాంక్‌లో యువసేన కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు జన్మదినోత్సవాన్ని యూత్‌కాంగ్రెస్, ఎస్ఎస్ఎస్ యువసేన ఆధ్వర్యంలో రెండురోజుల పాటు నిర్వహించుకోవటం జరిగిందన్నారు.

29 బుధవారం రోజున హైదరాబాద్‌లోని గాంధీఆసుపత్రి, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి, కోటి మెటర్నిటి ఆసుపత్రిలోని పేషెంట్లకు వారి వెంట ఉన్న బందువులకు దాదాపు వెయ్యిమందికి అన్నదానం నిర్వహించగా గురువారం మంత్రి జన్మదినోత్సవం రోజున గాంధీభవన్‌లో పలువరు కాంగ్రెస్ నాయకుల సమక్షంలో బారీ కేక్ కట్ చేయటంతో పాటు పండ్ల రసాలను పంపిణీ చేశామని అదేవిధ:గా చిరంజీవి బ్లడ్‌బ్యాంక్‌లో రక్తదానం చేయటం జరిగిందన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు రాష్ట్రంలోని యువతకు మార్గదర్శకులుగా ఉన్నారని యువతకు ఉపాధి కల్పించగానికి ప్రభుత్వం పరంగా అనేక పరిశ్రమలను, ఐటీ కంపెనీలను తీసుకరావటం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య లేకుండా మంత్రి శ్రీధర్‌బాబు చూసుకుంటాడని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రవంలో సీనియర్ నాయకులు ముస్కుల లోకేందర్‌రెడ్డి, లోకే రమాకాంత్, పెద్దపల్లి జిల్లా డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి శ్రీధర్‌బాబుతోనే మంథని అభివృద్ధి సాధ్యం



## - మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమ

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపాలిటితో పాటు మంథని నియోజకవర్గం అన్నివిధాలుగా అభివృద్ధి చేయటం మంత్రి శ్రీధర్‌బాబుతోనే సాధ్యమవుతుందని మంథని మున్సిపల్ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు తీసుకవచ్చిన ఘనత మంత్రికి దక్కుతుందని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమ సురేష్‌రెడ్డి అన్నారు. గురువారం మంత్రి శ్రీధర్‌బాబు 55వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంథని మున్సిపల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రజలకు అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా బొక్కలవాగు కట్టపైన మొక్కలు నాటారు. అనంతరం పట్టణంలోని దత్తాత్రేయ దేవాలయంలో, కన్నాల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంత్రి శ్రీధర్‌బాబు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ నాయకుడు మరిన్ని కీలక పదవులు నిర్వహించాలని ఆమె అన్నారు. రాబోయే రోజుల్లో మంథని మున్సిపాలిటిని మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో ఆదర్శమున్సిపాలిటిగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు అయిలి ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ సీపతి బానయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరంభట్ల సంతోషిణీ, కౌన్సిలర్లు వికె రవి, నక్క నాగేంద్ర శంకర్, వేముల లక్ష్మి సమ్మయ్య, కుర్రు లింగయ్య, బిసిసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పర్శవేన మోహన్‌యాదవ్, పోలు శివ, లైశెట్టి రజిత, నామని సుగుణ, మాదాసి పద్మ తదితరులు పాల్గొన్నారు.

### కన్నాలలో ...

మంత్రి శ్రీధర్‌బాబు 55వ జన్మదినోత్సవాని ్న పురస్కరించుకుని మంథని మండలం కన్నాల గ్రామంలో జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామి దేవాలయంలో కేక్ కట్ చేయటంతో పాటు 55 కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తొకల మల్లేశ్, గుడిసె గట్టయ్యయాదవ్, దామోదర్‌రెడ్డి, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

## సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు

వీణవంక, ప్రభాత వార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు రవి యాదవ్ అన్నారు. వీణవంక మండలం ఎలబాక గ్రామంలోని హమాలీ వర్కర్స్ యూనియన్, ఉపాధీ కూలీల ఆధ్వర్యంలో గురువారం సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ... కార్మిక వర్గ హక్కులకై రాజీలేని పోరాటాలు నిర్వహించడానికి, రివిజనిస్ట్ పోకడలకు వ్యతిరేకంగా ఐక్యత పోరాటం నినాదంగా 1970లో సిఐటియు ఆవిర్భవించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లెపు సంపత్ రెడ్డి, బండి ఐలయ్య, అరుకాల సదయ్య, నల్లగోని తిరుపతి, తెడ్ల కుమార్, పిల్లి అంజితో పాటు తదితరులు పాల్గొన్నారు.



# విత్తన దుకాణాలను విస్తృత తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి ప్రణీత

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండల కేంద్రంలోని రైతులకు ఈ వానాకాలం 2024 సీజన్ మొదలైంది. మన మండలంలో సుమారు 6500 ఎకరాలలో పత్తి సాగు చేసే అవకాశం ఉంది. దాని కొరకు అవసరమయ్యే పత్తి విత్తనాల ప్యాకెట్స్ విత్తన డీలర్ల దగ్గర అందుబాటులో కలవు. మే 24 నుండి మండలంలోని అన్ని దుకాణాలలో పత్తి ప్యాకెట్ల కొనుగోలు, అమ్మకాలను నిశితంగా పరిశీలించారు. మండల పరిధిలో వ్యవసాయ అధికారి, గ్రామాల పరిధిలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ప్రత్యక్షంగా తనిఖీ చేస్తున్నారు. ఇప్పటి వరకు మండలంలో 9 మంది డీలర్ల వద్ద 7519 పత్తి ప్యాకెట్లు సమకూర్చుకోగా అందులో 418 ప్యాకెట్లు రైతులకు అమ్మకాలు జరిగాయి. డీలర్లు విధిగా రోజువారి రైతుకు విత్తనాల అమ్మకాల వివరాలు నమోదు చేయాలని డీలర్లను ఆదేశించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి ప్రణీత తెలిపారు.



## తెలంగాణ చిహ్నం, పాటలో మార్పులు ఉపసంహరించుకోవాలి

-సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ



**మునగాల ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ చిహ్నం, అదేవిధంగా జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా రూపకల్పన చేసే క్రమంలో చిహ్నంలో ఉన్న కాకతీయ కళాతోరణాన్ని, చార్మినార్‌ను, అదేవిధంగా జయ జయహే గీతంలో ఉన్న పదాలను రాచరికపు ఆనవాళ్ళ పేరుతో తొలగించాలని వార్తలు వస్తున్న నేపథ్యంలో అలాంటి ఆలోచనను పునరాలోచన చేయాలని మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులకు ప్రతి ఉద్యమకారుడు, కవులు, కళాకారులు, రచయితలు, ప్రతి ఒక్కరు రాజకీయాలకతీతంగా స్పందించాలని కోరారు.

## దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ అభినందనీయం

-పందిరి నాగిరెడ్డి



**మునగాల ప్రభాతవార్త:** గురువారం మునాల మండలం ముకుందాపురం గ్రామంలోని ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాత నారవరాజు నరసింగరావు, ఉమా మహేశ్వరి దంపతులు సేవా దృక్పథంతో వృద్ధులకు అన్న ప్రసాదం, అరిటిపండ్లు అందజేయడం అభినందనీయం అని పందిరి ఫౌండేషన్ ఛైర్మన్ పందిరి నాగిరెడ్డి అన్నారు. దాత నరసింహగరావు దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సెక్రెటరీ ఇమ్మడి సతీష్ బాబు, గౌరవ సలహాదారు ఎస్ఎస్ రావు, ఫౌండేషన్ సభ్యులు పనస నాగేశ్వరరావు, ఇంద్రశేఖర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, రామకృష్ణ, నాగరాజు, భవ్య తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన రాగిజావ పంపిణీ కార్యక్రమం

*హాలియా, ప్రభాతవార్త, మే 30:*

దాతృత పౌండేషన్ అధ్వర్యంలో ఎండాకాలంలో రెండు నెలల నుంచి హాలియా ప్రధాన సెంటర్‌లో నిర్వహిస్తున్న రాగిజావ పంపిణీ కార్యక్రమం గురువారంతో విజయవంతంగా ముగిసిందని దాతృత పౌండేషన్ నల్లగొండ ప్రెసిడెంట్ కాంసాని వెంకటిరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పౌండేషన్ ద్వారా నిర్వహించిన రాగి జావ పంపిణీ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలను తెలియజేశారు. మునుమందు మరెన్నో మంచికార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మారుపాక మల్లీఖార్జున్‌గౌడ్, వడ్డే సతీష్‌రెడ్డి, చలమల వెంకటరెడ్డి, అనుముల ప్రశాంత్, ఐతగోని సతీష్ , మారోజు సుబ్రమణ్యం, చిట్టిమళ్ల శివ, కిరణ్, అనిల్, యాజాజ్, రాకేష్, మనోజ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో గురువారం పలు కుటుంబాలను ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. గ్రామానికి చెందిన గుంటి బాలమ్మ గుండెపోటుతో మృతిచెందగా ఆ కుటుంబాన్ని కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, ఓబీసీ సెల్ రాజాపేట మండల అధ్యక్షులు బొంత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్ I పరీక్ష పకడ్బందిగా నిర్వహించాలి





- ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించరు
- కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి
- కలెక్టరన వెంకట్రావు

*ప్రభాతవార్త, సూర్యాపేట:*

జిల్లాలో వచ్చే జూన్ 9న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష సజావుగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 పరీక్షా నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక, అదనపు కలెక్టర్ ఎం. నాగేశ్వర రావుతో కలిసి సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ,జూన్ 9వ తేదీన ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.00 వరకు నిర్వహించ నున్న గ్రూప్ వన్ పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా పకడ్బంది ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో వికలాంగుల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని సూచించారు. అదేవిధంగా స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి స్ట్రాంగ్ రూంకు ఎగ్జామ్ మెటీరియల్ తరలించ డంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచిం చారు. సూర్యాపేటలో ఏర్పాటు చేయనున్న 32 కేంద్రాల్లో 9745 మంది అభ్యర్థులు పరీక్షను రాయనున్నారని, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యంగా నిరంతర విద్యుత్, త్రాగునీరు, టాయిలెట్స్ ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో 10.15 తరువాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వాచ్, సెల్ ఫోన్ అలాగే బూట్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని ఆదేశించారు. నియమించిన వివిధ విభాగాల అధికారులు నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ స్టాల్ చేపట్టాలని, అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఏదైనా గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రశ్నాపత్రాలు ఎట్టి పరిస్థితిలో కూడా పరీక్షా ముగిసే వరకు బయ టకు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. తదుపరి అదనపు ఎస్పీ నాగేశ్వరరావు మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠ మైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తామని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం జూన్ 3 నుండి 19 వరకు చేపట్టే బడిబాట బ్రోచర్‌ను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవ్, యస్.వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, కో ఆర్డినేటర్ డా॥ వెంకటేశ్వర్లు, డి.ఈ.ఓ అశోక్, ఏఓ సుదర్శన్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల ఆర్థిక బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం





- త్వరలో మహిళా శక్తి పాలసీ
- నాణ్యతే కొలమానం
- ప్రాజెక్ట్ ద్వారా మెరుగైన శిక్షణ అందిస్తాం
- సందీప్ కుమార్ సుల్తానియా

*ప్రభాతవార్త, సూర్యాపేట:*

మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆదిశగా మహిళా సంఘాలకు మెరుగైన శిక్షణలు కల్పిస్తున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. గురువారం ఆత్మకూరు ఎస్ మండలంలో మహిళ స్వశక్తి కుట్టు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంకతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఏక రూప దుస్తులు అందించే లక్ష్యంతో రాష్ట్రంలో 70 లక్షల జతల దుస్తులు కుట్టిచ్చే బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించామని అన్నారు. అన్ని జిల్లాల్లో 45 రోజుల్లో మహిళా స్వశక్తి కుట్టు కేంద్రాల ద్వారా ఎంతో బాధ్యతాయుతంగా దుస్తులు నాణ్యతతో సిద్ధం చేస్తున్నారని సూర్యాపేట జిల్లాలో పర్యటించడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో దుస్తులు ప్రయివేట్ సంస్థలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సంఘాల ఆధ్వర్యంలో కుట్టు కేంద్రాలలో ఒక్కొక్క మహిళా రోజుకు 7 జతలు అందిస్తున్నారని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వ వరంగా మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాలలో మహిళ కమిటీలు చేపట్టామని త్వరలో మహిళ పాలసీ చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మండలంలో కట్టింగ్ మిషన్లు అందించడం జరుగుతుందని ఇకపై ప్రతి పనిలో మహిళా సంఘాలకు చేయూత కల్పించనున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ వంటి నగరాల్లో మహిళకు మెరుగైన శిక్షణ ఇచ్చి రెడీమేడ్ దుస్తులలో చేయూత కల్పించడం జరుగుతుందని అన్నారు. తదుపరి మహిళలు కుడుతున్న తీరును పరిశీలించి జిల్లాలో 74 శాతం పూర్తి చేసినందుకు మహిళను, జిల్లా యంత్రాంగాన్ని ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం మేరకు జిల్లాలో 23 మండలాల్లో గల 783 ప్రభుత్వ పాఠశాలలో 43245 విద్యార్థుల దుస్తులకు గాను 62 ప్రాంతాల్లో 721 మహిళా సంఘాల సభ్యులచే ఇప్పటి వరకు 31940 మంది విద్యార్థులకు దుస్తులు సిద్ధం చేశామని అలాగే మిగిలిన దుస్తులు నిర్దేశించిన సమయంలోపు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం మహిళా సంఘాలకు ఆదాయ వనరులు పెంపొందే దిశగా మెరుగైన శిక్షణ కల్పిస్తామని అలాగే ఎకనకడకూడా రాజీ పడకుండా నాణ్యమైన దుస్తులు అందిస్తున్నామని, ప్రతి విద్యార్థి పాఠశాలల పున ప్రారంభం నుండి నూతన దుస్తులు ధరించి వచ్చే విధంగా అన్ని పాఠశాలలు ప్రధానోపాధ్యాయులకు సూచనలు జారీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ మధుసూదన్ రాజు, సి.ఈ.ఓ అప్పారావు డి.ఈ.ఓ అశోక్, ఎపిడి సురేష్ కుమార్, ఎంపీడీఓ ఎమ్‌పిఓ సంజీవ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పునఃప్రారంభానికి ముందే అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి





**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో జడ్పిహెచ్ఎస్‌ను సందర్శించిన కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పాఠశాల పునఃప్రారంభ సమయానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసి, విద్యార్థుల కోసం పాఠశాలను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి సందర్శించి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పాఠశాలలో ఉన్న వసతులు వంటి అంశాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బాలికలకు బాలురకు ప్రత్యేకంగా టాయిలెట్లు అవసరమైన మేర నిర్మించాలని, 10 మంది బాలికలకు ఒక టాయిలెట్ ఉండాలని, బాలుర కోసం అధికంగా యూరినల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలలో అవసరమైన చిన్న చిన్న వసతులు కల్పించేందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీ వద్ద మొదటి దశలో 25వేల రూపాయల నగదు అందుబాటులో ఉంచిందని, వీటిని ఎటువంటి అనుమతి లేకుండా అత్యవసర నిధుల కింద అమ్మ ఆదర్శ కమిటీలు ఖర్చు చేయవచ్చని, సంబంధిత బిలట్లులను సమ్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, డిఆర్‌డిఓ ఆర్.రవీందర్, జిల్లా పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పిఎం.షేక్, పాఠశాల హెడ్ మాస్టర్ పురుషోత్తం, ఎంఈఓ సురేందర్, ఎపిఎం దివ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ శ్వేత, క్లస్టర్ మెంబర్ రజిత, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## నాగేపల్లిలో సివిల్ రైట్స్ డే



**రామగిరి-ప్రభాతవార్త :** రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో గురువారం జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సివిల్ రైట్స్‌డే కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖ నిర్వహించింది. హెచ్‌డబ్ల్యూఓ సంతోష్ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆర్ఐ రాజబాబు,అంబేద్కర్ సంఘం నాయకులు బూడిద సమ్మయ్య,మేకల సురేష్,రామగిరి రమేష్,సంతోష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనాన్ని నిర్మూలించాలని,అక్కడి ప్రజలకు రాజ్యాంగంలోని ఎస్సీ.ఎస్టి చట్టాలపై అవాహన కల్పించారు. ప్రజలకు సంబంధించిన పౌర హక్కుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రామగిరి పోలిస్ కానిస్టేబుల్, సూపర్‌వైజర్ కళావతి,ఏఎన్ఎం రాణి,సిఆర్‌పి మమత,ఆశా వర్కర్,వివోఏ పంచాయతీ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**బీర్‌పూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా కొల్వాయి నరసింహులపల్లి గ్రామాల పాఠశాలలో చేపడుతున్నా పనులను అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల పనులను జాప్యం చేయకుండా స్కూల్స్ మొదలయ్యే కంటే ముందుగా అన్ని పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దివాకర్,పిఆర్ ఈఈ రహమాన్,డిఈ మిలింద్,ఎఇ విజయ్,ఎంపిడివో లచ్చాలు, ఎంపిటిసి రంగు లక్ష్మణ్,ప్యాక్స్ చైర్మన్ పొలసని నవీన్‌రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యం

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ - తారకరామ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ చెకప్**






**సిరిసిల్ల బ్యూరో, మే 30, ప్రభాతవార్త :** రాత్రింబవళ్లు పని చేయడంతో పాటు ప్రతిరోజు అనేక ఆటంకాలు, ఒత్తిడిని ఎదుర్కొంటున్న పోలీసుల ఆరోగ్యమే తమ ప్రథమ ప్రాదాన్యతని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారి ఆరోగ్య పరిరక్షణలో బాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ప్రత్యేక చొరవతో తారకరామ మల్టీ స్పెషాలిటి హస్పిటల్, లక్ష్మీ నరసింహ హస్పిటల్స్ ఆద్వర్యంలో గురువారం సిరిసిల్ల పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో వైద్య శిభిరాన్ని నిర్వహించారు. పోలీస్ అధికారులు, సిబ్బందికి డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్యానికి అధిక ప్రాదాన్యతనివ్వడం జరుగుతుందన్నారు. రాత్రింబవళ్లు పనిచేయడంతో తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్న సిబ్బంది కోసం జిల్లా పోలీస్ శాఖ ఆద్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపులు, యోగ, క్రీడలు తదితర వాటిని నిర్వహిస్తున్నామని ఎస్పీ తెలిపారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్యమే గొప్ప సంపదని పౌరులకు పారదర్శకమైన సేవలను అందించడంలో ప్రతి పోలీస్ జీవితంలో ఆరోగ్యం కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. పోలీసులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్యుల సలహాలను పాటించాలన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం, యోగ లాంటివి దినచర్యలో బాగం చేసుకోవాలని ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వాటి బారిన పడకుండ ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే మంచిదని ఎస్పీ అఖిల్ మహజన్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్రచారి, మురళీకృష్ణ, డాక్టర్‌లు మహేష్, నరేష్ కుమార్, రీనాశర్మిలి, కె సూర్య, సిఐలు రఘుపతి, అనిల్‌కుమార్, శ్రీనివాస్, ఆర్ఐలు యాదగిరి, రమేష్, ఆసుపత్రుల నిర్వహకులు దొంతుల రమేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 ఏరియాలో పర్యటించిన డైరెక్టర్

**- ఇఅండ్ఎం డి సత్యనారాయణ**



**రామగిరి-ప్రభాతవార్త:** ఉపరితల గనులలో వర్షాకాలం నీరు నిలువకుండా తగిన చర్యలను చేపట్టాలని,అందుకు కావలిసిన ప్రణాళికలను రూపొందించుకోవాలని డైరెక్టర్ డి సత్యనారాయణ రావు అన్నారు. గురువారం వారు ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి1,ఓసిపి2 ఉపరితల గనులను సందర్శించారు. ఓసిపి1 కార్యాలయం నందు ఆర్జీ3 జీఎం ఎన్ సుధాకర్ రావు తో పాటు సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి యంత్రాల పనితీరు,పరికరాలు,పంపులు మొదలగు అంశాలపై చర్చించారు. అనంతరం వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం ఉపరితల గనులలో నీరు నిలవకుండా తగిన చర్యలను ఇప్పటినుండే చేపట్టాలని,అందుకు కావలిసిన ప్రణాళికలను రూపొందించుకోని,నీరు నిల్వ ఉండకుండా ఉండడానికి కావలిసిన పంపులను ఏర్పాటు చేసుకోవాలని,డీజిల్ వినియోగాన్ని నియంత్రించడానికి తగు చర్యలను చేపట్టాలని. యంత్రాల విడిభాగాల కొరతతో ఏ యంత్రం కూడ ఆగ కూడదని,ఎప్పటికప్పుడు యంత్రాలకు మరమ్మత్తు చేసి అందుబాటులో ఉండేలా చూడాలని,యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని సూచించారు.

### వార్త కథనానికి స్పందన

## విద్యుత్ స్తంభానికి మరమ్మత్తులు

**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో నాగిరెడ్డి వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ ప్రధాన వైర్లపై గాలి దుమారానికి చెట్టు పడినప్పటికీ సెస్ సిబ్బంది పట్టించుకోకపోవడంతో ఈ నెల 29వ తేదీన వార్త దినపత్రిక కరీంనగర్ ఎడిషన్‌లో 'ప్రమాదమని తెలిసిన... పట్టించుకోరా..' అనే వార్త కథనం ప్రచూరణ కాగా, స్పందించిన సెస్ లైన్‌మెన్ శంకర్ ఆధ్వ్యంలో విద్యుత్ వైర్ల మీద పడ్ల చెట్లను తొలగించి, విద్యుత్‌ను పునరుద్ధరించారు. ఐదు రోజుల నుంచి విద్యుత్ సరఫరా లేకపోవడంతో పశువుల తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వార్త కథనంతో విద్యుత్ స్తంభానికి మరమ్మత్తులు చేపట్టడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయండి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్,ప్రభాతవార్త:** జూన్ 2వ తేదీన ఆదివారం జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జూన్ 2 ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు కలెక్టరేట్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రసంగం ఉంటుందని పేర్కొన్నారు. ఈ వేడుకలకు హాజరయ్యేలా ప్రజాప్రతినిధులు, అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు విస్తృతంగా చేపట్టాలని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు ఘన సన్మానం ఉంటుందని తెలిపారు. వారి కుటుంబాలకు సమాచారం అందించాలని చెప్పారు. జిల్లాలో గ్రామపంచాయతీలు, మున్సిపల్, ఎంపీపీ, జడ్పీ కార్యాలయాలు, మండల, జిల్లా అధికారుల కార్యాలయాల్లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని సూచించారు. ఆయా కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని పేర్కొన్నారు. పోలీసు గౌరవ వందనానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేడుకలు అట్టహాసంగా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు.

**కలెక్టరేట్‌లో స్థల పరిశీలన...** రాష్ట్ర ఆవిర్భావ వేడుకల నిర్వహణకు కలెక్టరేట్లో అనువైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. జెండా ఆవిష్కరణ, వేడుకలు, అతిథుల కోసం ఏర్పాటు చేసే ప్రాంతాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వేడుకల ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. డిఆర్ఓ పవన్ కుమార్, కలెక్టరేట్ ఏవో సుధాకర్, సూపరిండెంట్ కాళీ చరణ్ తదితరులు పాల్గొన్నారు.